WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భటై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 252 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | గురువారం 11 సెప్టెంబర్ 2025 | వెల : 2-00



## మేమిద్దరం మాట్లాడుకుంటాం

- పరస్పర భేటీకి ఎదురు చూస్తున్నాం
- వాణిజ్య ఒప్పందంపై ఉభయపక్షాల కృషి కొనసాగుతోంది
- అగ్రరాజ్యాధిపతి డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడేందుకు తాను కూడా ఎదురుచూస్తున్నా
- సామాజిక మాధ్యమాల్లో మోదీ, ట్రంప్ ఉద్ఘాటన

2



## ఉపరాష్ట్రపతి ఎన్నికలోనూ ఓట్ల చోరీ

- బీజేపీ దేశవ్యాప్తంగా ఓట్లు దొంగిలిస్తోంది
- కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ఉద్ధవ్ శివసేన, డీఎంకే ఎంపీల్లో కొందరు క్రాస్‌ఓటింగ్‌కు పాల్పడ్డారని ఆరోపణలు
- దీనిపై విచారణ జరపాలి
- కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ

# కాలుష్య కోరల్లో పచ్చని పల్లెటూర్లు



**వ్యర్థ జలాలతో మూగజీవాలు మృత్యువాత**
**పొగ కాలుష్యంతో దీర్ఘకాలిక వ్యాధులు**
**పట్టించుకోని పొల్యూషన్ నియంత్రణ అధికారులు**

**పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 10.**

పరిశ్రమల స్థాపనతో ఉపాధి దొరుకుతుందనే ఆశ ఉన్నప్పటికీ పరిశ్రమల నుండి విడుదలయ్యే పొగ, వ్యర్థ జలాల వల్ల పలు గ్రామాలు కాలుష్య కోరల్లో చిక్కుకొని జనం అల్లాడుతున్నారు. పచ్చని వ్యవసాయ పొలాలు, మూగజీవాలు అరుపులు, కళకళలాడే చిట్టి అడవితో ఎప్పుడు ఆహ్లాదకరంగా ఉండే పల్లె ప్రాంతాలు పరిశ్రమ వ్యర్థాలతో మూగజీవాలు మృత్యుగోషా, అనారోగ్య స్థితిలో బాధ్యతలు కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. పలు గ్రామాలలోని పరిశ్రమల నుండి వెలువడే దట్టమైన పొగ నలువైపులా కమ్మేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పెన్నేపల్లి, శిరసనంబేడు గ్రామ సమీపాలలో ఉన్న స్టీల్ పరిశ్రమల నుండి నిరంతరంగా వెలబడుతున్న దట్టమైన వ్యర్థాలతో పరిసర ప్రాంతాలను 6నుండి 8కిలోమీటర్లు మేరా పొగ కాలుష్యం కమ్మేస్తుంది. దీంతో పల్లె ప్రజలు రోగాల బారిన పడి కష్టాలు పడుతున్నారు. 15 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన ఇక్కడ స్టీల్ పరిశ్రమల నుండి గతంలో పొగ గొట్టాల ద్వారా పొగ విడుదల చేసేవారు. ఏడాది కిందట రెండు స్టీల్ పరిశ్రమలలో కొత్తగా రెండు అదనపు ప్లాంట్లు ఏర్పాటు చేయడంతో యంత్రాల నుండి వెలువడే పొగ బయటకు వదిలేస్తున్నారు. - మిగతా3లో

# బ్లాక్ మార్కెట్‌కు చంద్రబాబే భాగస్వామి

- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్.
- సీఎం సొంత జిల్లా, కుప్పంలో కూడా రైతులు ఆగచాట్లు పడుతున్నారు
- కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్.. అట్టర్‌ఫ్లాప్ సినిమా
- చంద్రబాబు అబద్ధాలు, మోసాలు ఒక స్థాయిలోనే ఉంటాయి
- కళ్లార్పకుండా అబద్ధాలు చెప్పే వ్యక్తి చంద్రబాబు
- 50 ఏళ్ల వాళ్లకు పెన్షన్ తీసేశారు. ఆడబిడ్డ నిధి ఎగిరిపోయింది



**తాడేపల్లి, స్వర్ణసాగరం**

ఏపీలో ఎరువులు దొరక్క రైతులు అవస్థలు పడుతుంటే మీకు పట్టదా చంద్రబాబు అని ప్రశ్నించారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. సమయానికి ఎరువులు అందిస్తే రైతులు రొడ్డెక్కాల్సిన పరిస్థితి ఎందుకొస్తుంది?. సీఎం సొంత జిల్లా, కుప్పంలో కూడా రైతులు ఆగచాట్లు పడుతున్నారు. దీనిపై చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు సమాధానం చెప్పాలన్నారు. బ్లాక్ మార్కెట్‌కు చంద్రబాబే భాగస్వామి అని చెప్పుకొచ్చారు. ఏపీలో యూరియా కొరత, రైతుల అవస్థలపై వైఎస్సార్‌సీపీ - మిగతా3లో



## మన రాజ్యాంగాన్ని చూసి గర్విస్తున్నాం

- పొరుగు దేశాల పరిస్థితి ఎలా ఉందో చూడండి
- బిల్లుల ఆమోదంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు వివాదంపై విచారణ సందర్భంగా సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్య
- ఇండియా కూటమి పార్టీల పాలిత రాష్ట్రాల వాదనలను తోసిపుచ్చిన కేంద్రం
- 1970 తర్వాత కేవలం 20 ఉదంతాల్లోనే బిల్లుల ఆమోదంలో జాప్యం జరిగిందని వెల్లడి

2



# ఏపీ సూపర్ హిట్

**రామరాజ్యం లక్ష్యంగానే కూటమిపాలన**
**అనంతలో అధరహో అనిపించిన సూపర్ సిక్స్ సభ**

- రాయలసీమ ను రతనాల సీమ చేస్తా
- ప్రజల దీవెనలతో హిట్ కూటమి కాంబినేషన్ కొనసాగుతుందని ప్రకటన
- ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ఒన్ సైడ్ గా గెలిపించండి
- సూపర్ సిక్స్ విజయోత్సవ వేదికగా ఆటో డ్రైవర్లకు కానుక
- దసరాకు ఆటో డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించిన సీఎం
- రప్పారప్పా అంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరిక
- వైసీపీ నాయకుడిది ధృతరాష్ట్ర కౌగిలి అని ఎద్దేవా చేసిన ముఖ్యమంత్రి
- సీమ అభివృద్ధి పై పేటెంట్ మాదేనన్న సీఎం
- అనంతలో కూటమి సూపర్ సిక్స్ -సూపర్ హిట్ సభలో సీఎం చంద్రబాబు ఉత్సాహభరిత ప్రసంగం



**అనంతపురం, స్వర్ణసాగరం**

కూటమి పార్టీలు తొలిసారిగా ఉమ్మడిగా అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభ అదరహో అనిపించింది. బహిరంగ సభకు భారీ సంఖ్యలో జనం, పార్టీ శ్రేణులు హాజరయ్యారు. ప్రజల ఆశీర్వాదంతో తమ హిట్ కాంబినేషన్ కొనసాగుతుందని కూటమి నేతలు సభా వేదికగా ప్రకటించారు. అనంతపురంలోని ఇంద్రప్రస్తానగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎన్డీఏ కూటమి 15 నెలల పాలనా విజయాలపై ఏర్పాటు చేసిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ బంపర్ హిట్ అయ్యింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సహా టీడీపీ, - మిగతా3లో

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# మన రాజ్యాంగాన్ని చూసి గర్విస్తున్నాం

దిల్లీ

భారత రాజ్యాంగాన్ని ఎంతో ముందు చూపుతో మన పెద్దలు రూపొందించారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్.గవాయ్ పేర్కొన్నారు. దేశ సమైక్యతకు, సమగ్రాభివృద్ధికి ఇది ఎంతగానో దోహదపడుతోందని అభిప్రాయపడ్డారు. మన రాజ్యాంగాన్ని చూసి గర్విస్తున్నామని ఆయన తెలిపారు. పొరుగు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్‌లలోని రాజకీయ సంక్షోభాలను ఉటంకిస్తూ జస్టిస్ గవాయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాల బిల్లుల ఆమోదంలో తనకు, గవర్నర్లకు న్యాయస్థానం గడువు నిర్దేశించడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కోరిన అభిప్రాయం అంశమై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ముందు బుధవారం వాదనలు కొనసాగాయి. సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు. విచారణ క్రమంలో భారత రాజ్యాంగాన్ని ప్రస్తావించిన జస్టిస్ బి.ఆర్.గవాయ్.. ప్రజాప్రాముఖ్యం కలిగిన లేదా ప్రజలను ప్రభావితం చేసే ఏదైనా చట్టంపై సుప్రీంకోర్టు సలహా కోరే హక్కు రాష్ట్రపతికి ఉందన్నారు. 'పొరుగుదేశాల్లో ఏం జరుగుతుందో చూడండి. నేపాల్‌లో పరిస్థితిని గమనించండి' అని వ్యాఖ్యానించారు. 'అవును.. బంగ్లాదేశ్‌లోనూ రాజకీయ అస్థిరత్వం నెలకొంది' అంటూ జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పందించారు.

**90% బిల్లులకు నెలలోపే ఆమోదం: తుషార్ మెహతా**

శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులను నిలిపి ఉంచే విషయంలో గవర్నర్ల అధికారాలను సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సమర్థించారు. దేశంలో అటువంటి కేసులు తక్కువే ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు పంపించే అన్ని బిల్లుల్లో గవర్నర్లు 90 శాతానికి పైగా నెలలోపే సమ్మతి తెలుపుతారని చెప్పారు. 1970 నుంచి 2025 వరకు తమిళనాడుకు చెందిన ఏడు బిల్లులు సహా 20 బిల్లులు మాత్రమే రిజర్వులో ఉన్నట్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అయితే, ఈ గణాంకాల వెల్లడికి అనుమతించలేమని ధర్మాసనం పేర్కొంది. ఇవే తరహా గణాంకాలను ప్రతివాదులు తెలుపబోగా అభ్యంతరం తెలిపిన



విషయాన్ని గుర్తు చేసింది. రాజ్యాంగపరమైన అంశాలపైనే దృష్టి సారిద్దామని తెలిపింది. శాసనాల నిర్మాణంలో గవర్నర్‌కు ఓటింగ్ అధికారం లేకపోయినప్పటికీ ఆయన సమ్మతి తెలిపితేనే బిల్లు చట్టమవుతుందని తుషార్ మెహతా పేర్కొన్నారు. రాష్ట్రపతి, గవర్నర్ల హోదాలు అలంకార ప్రాయమైనవేనని, మంత్రి మండలి సిఫార్సులకు వారు ఆమోదం తెలపాల్సిందేనన్న ఇండియా కూటమి పార్టీల పాలిత రాష్ట్రాల వాదనలను ఆయన తోసిపుచ్చారు. బిల్లులపై గవర్నర్ల చర్యలు న్యాయసమీక్షకు లోబడి ఉండవని చెప్పారు.

# కాలుష్య కోరల్లో.. పచ్చని పల్లెటూర్లు

**పెళ్లకూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 10.**

పరిశ్రమల స్థాపనతో ఉపాధి దొరుకుతుందనే ఆశ ఉన్నప్పటికీ పరిశ్రమల నుండి విడుదలయ్యే పొగ, వ్యర్థ జలాల వల్ల పలు గ్రామాలు కాలుష్య కోరల్లో చిక్కుకొని జనం అల్లాడుతున్నారు. పచ్చని వ్యవసాయ పొలాలు, మూగజీవాలు అరుపులు, కళకళలాడే చిట్టి అడవితో ఎప్పుడు ఆహ్లాదకరంగా ఉండే పల్లె ప్రాంతాలు పరిశ్రమ వ్యర్థాలతో మూగజీవాలు మృత్యుగోషా, అనారోగ్య స్థితిలో బాధ్యతలు కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. పలు గ్రామాలలోని పరిశ్రమల నుండి వెలువడే దట్టమైన పొగ నలువైపులా కమ్మేయడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పెన్నేపల్లి, శిరసనంబేడు గ్రామ సమీపాలలో ఉన్న స్టీల్ పరిశ్రమల నుండి నిరంతరంగా వెలబడుతున్న దట్టమైన వ్యర్థాలతో పరిసర ప్రాంతాలను 6నుండి 8కిలోమీటర్లు మేరా పొగ కాలుష్యం కమ్మేస్తుంది. దీంతో పల్లె ప్రజలు రోగాల బారిన పడి కష్టాలు పడుతున్నారు. 15 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన ఇక్కడ స్టీల్ పరిశ్రమల నుండి గతంలో పొగ గొట్టాల ద్వారా పొగ విడుదల చేసేవారు. ఏడాది కిందట రెండు స్టీల్ పరిశ్రమలలో కొత్తగా రెండు అదనపు ప్లాంట్లు ఏర్పాటు చేయడంతో యంత్రాల నుండి వెలువడే పొగ బయటకు వదిలేస్తున్నారు. పరిశ్రమల నుండి నిరం తరం వెలువడే దట్టమైన పొగను కేవలం ఎత్తైన పొగ గొట్టాల నుండి విడుదల చేయాలని నిబంధనలు ఉన్నాయి. అలాగే పరిశ్రమ వ్యర్థాలు స్థానికంగా వదిలేయకుండా దూర ప్రాంతాలకు తరలించాలి. అయితే కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంగా చిన్నపాటి పొగ గొట్టాలను ఏర్పాటు చేసి ఎక్కువ భాగం యంత్రాలు, మండుతున్న కొలిమి నుండి నేరుగా పొగ బయటకు వదిలేస్తున్నారు. ప్రస్తుతం దట్టమైన పొగ పెన్నేపల్లి, కానూరు, శిరసనంబేడు, రాజుపాలెం జీలపాటురు, పాలచూరు తదితర ప్రాంతాలలో కమ్ముకోవడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకోలేక అనేక కష్టాలు పడుతున్నారు. ఇక్కడ వరి సాగు చేసే రైతులు గాలి కాలుష్యంతో పంటలు దెబ్బతిని దిగుబడి తగ్గిపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత కొన్నేళ్ళుగా పరిశ్రమలు నిర్వేరామంగా నడుస్తుండడం వలన పరిశ్రమల నుండి వచ్చే పొగ దట్టమైన మేఘాల ఈప్రాంతాన్ని చుట్టేస్తుంది. దాంతో పరిశ్రమల వల్ల పరిసర గ్రామాలు వాయు కాలుష్య కోరల్లో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిశ్రమలు విడుదల చేసే పొగ వలన వివిధ గ్రామాల్లో ఎక్కువమంది శ్వాసకోశ సంబంధిత రోగాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారు.







అదేవిధంగా పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలను చెరువుల్లోకి, గ్రామ సమీ పాలను వ్యవసాయ పొలా ల్లోకి వదిలేయడంతో సాగునీరు తాగునీరు కలు షిత మవుతుందని రైతులు వాపోతున్నారు.

**మృత్యువాత పడుతున్న మూగజీవాలు**

మేనకూరు సెజ్ ప్రాంతంలో పాలచూరు రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేసి ఉన్న "వ్యర్ధ జలాలు శుద్ధికరణ పరిశ్రమ" యాజమాన్యం కాలుష్య జలాలను సమీపంలో ఉన్న మామిడి కాలువలోకి వదిలేస్తున్నారు. దాంతో అటుగా మేత కోసం వెళ్ళిన మూగజీవాలు వ్యర్థ జలాలను తాగి మృత్యువాత పడుతున్నాయి. సెజ్ ప్రాంతంలో ఉన్న పరిశ్రమల నుండి విడుదలయ్యే వ్యర్ధ జలాలను ఓపరిశ్రమ ద్వారా శుద్ధికరించి ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా సముద్రానికి తరలించాలి. కానీ పరిశ్రమ యాజమాన్యం వ్యర్ధ జలాలను శుద్ధికరించకుండా సమీపంలో ఉన్న మామిడి కాలవలోకి నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. పాలచూరు గ్రామంలో ఎక్కువ మంది పాడి రైతులు ఉండడం వల్ల గ్రామ సమీపంలో ఉన్న మామిడి కాలవ పరిసర ప్రాంతానికి మేత కోసం మూగజీవాలు తీసుకెళుతుంటారు. పరిశ్రమ నుండి విడుదలైన వ్యర్థజలాలు తాగడంతో మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. ఈ క్రమంలో గ్రామానికి చెందిన బట్ట ధనుంజయులు నాలుగు ఆవులు, కాటూరు గోవర్ధన్ రెండు ఆవులు, బట్ట వీర రాఘవులు రెండు ఆవులు, గోన వెంకట రమణయ్య ఒక ఎద్దు, పూరేటి నల్లయ్య ఒక ఆవు, బట్ట రమేష్ ఒక ఆవు మొత్తం పది ఆవులు, ఒక ఎద్దు వ్యర్థ జలాలు తాగి మృతి చెందాయి. దాంతో ఒక్కొక్కరు వేలల్లో నష్టపోయినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**పరిశ్రమల్లో కార్మికులకు రక్షణ కరువు**

శిరసనంబేడు, పెన్నేపల్లి, పాలచూరు గ్రామాల్లో ఉన్న పలు పరిశ్రమల్లో పనిచేస్తున్న పొరుగు రాష్ట్రాలకు చెందిన కార్మికులకు రక్షణ లేదు. ప్రమాదకరమైన యంత్రాలు వద్ద పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కవచాలు అందుబాటులో లేకపోవడం ఇక్కడ కార్మికులు పలు ప్రమాదాలకు గురి అవుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. ఈక్రమంలోనే గతంలో కూడా అనేక పర్యాయాలు పరిశ్రమల్లో బ్లాస్టింగ్లు జరిగి అనేకమంది పొరుగు రాష్ట్రాలకు చెందిన కార్మికులు మృత్యువాత పడ్డారు. ఈ క్రమంలోనే అనేకసార్లు ప్రమాదాల సంభవించిన సమాచారం బయటకు రానీకుండా పరిశ్రమ యాజమాన్యం తగిన జాగ్రత్తలు చేపడుతుంది.

**పట్టించుకోని పొల్యూషన్ కంట్రోల్ అధికారులు**

పరిశ్రమల నుండి వచ్చే వ్యర్థాలు విడుదలవుతున్న పొగ తదితర వాటిపై చర్యలు చేపట్టాల్సిన పొల్యూషన్ అధికారులు మామూళ్లతో సరిపెట్టుకుంటున్నట్లు స్థానికులు బాహాటకంగా విమర్శలు చేస్తున్నారు. ఈక్రమంలోనే ప్రతి ఆరు నెలలకు ఒకసారి పరిశ్రమ వద్దకు తనిఖీలు పేరుతో వచ్చే జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఉన్నతాధికారులు చేతివాటం ప్రదర్శించడం వల్లే పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికులు బాహాటకంగా ఆరోపణలు చేస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ఇక్కడ రైతులు దిక్కుతోచుక అయోమయంలో ఉన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి పరిశ్రమల నుండి విడుదలవుతున్న కాలుష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉన్నతాధి కారులను వివరణ కోరెందుకు ప్రయత్నించగా ఫోన్ లిఫ్ట్ చేయకుండా స్పందించకపోవడం విశేషం.

# మేమిద్దరం మాట్లాడుకుంటాం

దిల్లీ, వాషింగ్టన్

అదనపు సుంకాల మోతతో సంబంధాలు దెబ్బతిన్నవేళ మళ్లీ సుహృద్భావ వాతావరణం చిగురించే సంకేతాలు భారత్, అమెరికాల నోట వెలువడ్డాయి. కలిసి పనిచేయాలని అనుకుంటున్నట్లు రెండు దేశాల సారథులు సామాజిక మాధ్యమాల వేదికగా చెప్పారు. 'నాకెంతో మంచి మిత్రుడైన భారత ప్రధాని నరేంద్ర మోదీతో రాబోయే వారాల్లో మాట్లాడేందుకు ఎదురుచూస్తున్నాను' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. అడ్డంకుల్ని అధిగమించుకుని ఒప్పందాన్ని ఖరారు చేసుకునేందుకు ఇరుపక్షాలూ చర్చలు కొనసాగిస్తున్నాయని ప్రకటించడానికి తానెంతో సంతోషిస్తున్నానని చెప్పారు. రెండు గొప్పదేశాల మధ్య విజయవంతమైన ఒప్పందం కుదరడంలో ఎలాంటి ఇబ్బంది ఉండబోదనేది తన నిశ్చితాభిప్రాయమని పేర్కొన్నారు.

**సహజ భాగస్వాములమన్న భారత్**

వాణిజ్య ఒప్పందంపై ఉభయపక్షాల కృషి కొనసాగుతోందని, అగ్రరాజ్యాధిపతి డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడేందుకు తాను కూడా ఎదురుచూస్తున్నానని మోదీ 'ఎక్స్' ద్వారా బదులిచ్చారు. "భారత్-అమెరికా సన్నిహిత మిత్రదేశాలు. సహజ భాగస్వాములు. రెండు దేశాల భాగస్వామ్యానికి అపార అవకాశాలు ఉన్నాయి. వాటిని వినియోగించుకునేందుకు వీలుగా వాణిజ్య చర్చలు జరుగుతాయని నాకు నమ్మకం ఉంది. చర్చల్ని సత్వరం ముగించేందుకు మా బృందాలు పనిచేస్తున్నాయి. ఇరు దేశాల ప్రజలకు ఉజ్వలమైన, మరింత సుసంపన్నమైన భవితవ్యం ఉండేలా చూసేందుకు మేం కలిసి పనిచేస్తాం" అని వివరించారు. మోదీ వ్యాఖ్యల్ని ట్రంప్ తన ఖాతాద్వారా తిరిగి పంచుకున్నారు. ఇరువురు నేతలు సానుకూలంగా మాట్లాడటం గత నాలుగు రోజుల్లో ఇది రెండోసారి. భారత నౌకాదళ అవసరాల కోసం మరో విడత పి-8ఐ గస్తీ విమానాల కొనుగోలుకు సంబంధించి తుది అంశాల ఖరారుకు అమెరికా నుంచి ఉన్నతస్థాయి బృందం త్వరలో భారత్‌ను సందర్శించనుందనే సంకేతాలు ఉభయపక్షాల నుంచి వెలువడ్డాయి.

భారత్‌పై టారిఫ్ వేయాలని ఈయూకు డిమాండ్! రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు చైనా, భారత్‌లపై 100% టారిఫ్ వడ్డించాల్సిందిగా ఐరోపా సమాఖ్య (ఈయూ)ను ట్రంప్ డిమాండ్ చేశారని 'ఫైనాన్షియల్ టైమ్స్' పత్రిక కథనం వెలువరించింది. అమెరికా, ఈయూ సీనియర్ అధికారులు మంగళవారం వాషింగ్టన్లో ఒక సమావేశంలో ఉన్నప్పుడు అసాధారణ రీతిలో నేరుగా అక్కడికే ఫోన్‌చేసి ఈ విషయం చెప్పారని వెల్లడించింది. దీనిపై అమెరికా, ఈయూ స్పందించలేదు.

## బ్యాటరీతో పనిచేసే గూడ్స్ క్యారియర్ ముషాక్ తయారీకి ఆమోదం పొందిన మెర్క్యురీ ఈవీ టెక్ లిమిటెడ్




హైదరాబాద్

విస్తృత శ్రేణి ఎలక్ట్రిక్ వాహనాల తయారీ వ్యాపారంలో నిమగ్నమైన ఈవీ పరిశ్రమలో ప్రముఖ సంస్థ, మెర్క్యురీ ఈవీ టెక్ లిమిటెడ్, బ్యాటరీతో పనిచేసే 4 డబ్ల్యూ గూడ్స్ క్యారియర్, ఎన్1 ముషాక్ ఈవీ తయారీకి ఆమోదం పొందినట్లు ప్రకటించింది. ముషాక్ ఈవీ అన్‌బ్రేకబుల్ బాడీని కలిగి, మన్నిక, భద్రతను నిర్ధారిస్తుంది. %ఎ%ఇది పూర్తిగా భారతదేశంలోనే తయారు చేయబడింది. స్థానిక పరిశ్రమలకు మద్దతు ఇస్తుంది. ఇంకా, ఇది రాబోయే ప్రభుత్వ సబ్సిడీకి అర్హత కలిగి ఉంటుంది. ఇది ప్రభుత్వం నుండి రాబోయే సబ్సిడీలకు అర్హత పొందుతుంది. ఇటీవల, కంపెనీని గుజరాత్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీలో కొరియా స్మార్ట్ ఇ-మొబిలిటీ అసోసియేషన్ ప్రతినిధి బృందంతో సమావేశానికి ఆహ్వానించారు. ముందుగా, కంపెనీ భావ్‌నగర్‌లో కొత్త ఎలక్ట్రిక్ వాహన షోరూమ్‌ను ప్రారంభించారు. వినూత్నమైన, అధునాతనమైన మేక్-ఇన్-ఇండియా ఎలక్ట్రిక్ మొబిలిటీ సొల్యూషన్స్ తో బాధ్యతాయుతమైన, హరిత రవాణా ప్రయాణాన్ని కొనసాగించడం కంపెనీ లక్ష్యం. క్లీన్ ఎనర్జీ ప్రత్యామ్నాయం వైపు మార్కెట్‌ను ముందుకు తీసుకెళ్లడానికి దేశవ్యాప్తంగా అన్నీ కలిసిన సేవ, ఛార్జింగ్ స్టేషన్‌లను అందించాలని ఇది కోరుకుంటుంది. దాని అత్యంత అధునాతన పరిశోధన, అభివృద్ధి కేంద్రంతో, కంపెనీ కొత్త, వినూత్నమైన, సరసమైన, శక్తి సమర్థవంతమైన ఎలక్ట్రిక్ వాహనాలు, దాని భాగాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఒకే ఒక్కడు.. మోదీ

"అల్లుడు సీజన్‌లాంటోడు.. వస్తాడు పోతాడు! మనవడు.. చెట్టు.. వస్తే పాతుకుపోతాడు" ...అని ఓ హిట్ సినిమాలో పాపులర్ డైలాగ్ ఉంది! 2014లో భారత ప్రధానిగా పగ్గాలు చేపట్టిన నరేంద్ర మోదీ కూడా అలాగే పాతుకుపోయారు! ఈ పదకొండేళ్ల కాలంలో పలు దేశాల్లో ప్రభుత్వాధినేతలెందరో మారారు. కానీ.. మోదీ ప్రజాదరణ, పాలన అప్రతిహతంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే.. "ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ప్రధాని.. నరేంద్రమోదీ! పదకొండేళ్లుగా ఆయన పీఎంగా ఉన్నారు. ఈ పదకొండేళ్లలో నేపాల్‌లో 9 మంది ప్రధానులు మారారు. పాకిస్థాన్‌లో ఐదుగురు.. యూకేలో ఆరుగురు.. జపాన్‌లో ముగ్గురు ప్రధానమంత్రులు మారారు! అమెరికాలో నలుగురు అధ్యక్షులు, శ్రీలంక దేశాల్లో నలుగురు, ఫ్రాన్స్‌లో ఇద్దరు అధ్యక్షులు మారారు!! ఇన్నేళ్లయినా మోదీకి ప్రజాదరణ 70 శాతానికి పైగానే ఉంది" ...అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్టు వైరల్ అవుతోంది. లెక్కలు తీస్తే... ఆ పోస్టులో చెప్పిన ప్రభుత్వాల మార్పిడి లెక్కలు కరెక్టేగానీ మోదీలాగానే ఒకే వ్యక్తి ఒకసారికి మించి ప్రధాని/అధ్యక్షుడు అయిన సందర్భాలున్నాయి. ఉదాహరణకు నేపాల్‌నే తీసుకుంటే.. 2014 నుంచి ఇప్పటిదాకా 9సార్లు ప్రభుత్వాలు మారాయి. కానీ.. ఈ సమయంలో ప్రధానులుగా ఉన్నది నలుగురే. సుశీల్ కోయిరాలా (ఒకసారి), ప్రచండ (మూడుసార్లు), షేర్ బహదూర్ దేవ్‌బా (మూడుసార్లు), కేపీ శర్మ ఓలి (రెండుసార్లు) ప్రధానులుగా వ్యవహరించారు. పాకిస్థాన్‌లో.. నవాజ్ షరీఫ్, షాహిద్ ఖాన్ అబ్బాసీ, నసీరుల్ ముల్క్ (ఆపద్ధర్మ ప్రధాని), ఇమ్రాన్ ఖాన్, షెహబాజ్ షరీఫ్ (రెండుసార్లు), అన్వరుల్ హక్ కాకర్ (ఆపద్ధర్మ ప్రధాని) ఈ పదకొండేళ్లలో ప్రధానులుగా ఉన్నారు. వీరిలో ఆపద్ధర్మ ప్రధానులను కూడా కలుపుకొంటే ఏడుగురు ప్రధానులు మారారు. ఇక.. రవి అస్తమించని సామ్రాజ్యంగా ఒకప్పుడు వెలుగొందిన యూకేలో 2014 మే నుంచి ఆరుగురు ప్రధానులు మారారు. మోదీ ప్రధాని అయ్యేనాటికే బ్రిటన్ పీఎంగా ఉన్న డేవిడ్ కామెరాన్ 2015లో మరోసారి ఎన్నికయ్యారు. కానీ.. బ్రిటన్ ఈయూలో ఉండాలా వద్దా అనే అంశంపై నిర్వహించిన రిఫరెండంలో ప్రజాభిప్రాయం తన అభిప్రాయానికి వ్యతిరేకంగా రావడంతో 2016 జూలైలో రాజీనామా చేశారు. ఆ తర్వాత వరుసగా థెరెసా మే, బోరిస్ జాన్సన్, లిజ్ ట్రస్, రిషి శునాక్, కీర్ స్టార్మర్.. ఆ దేశ ప్రధానులయ్యారు. జపాన్‌లో షింజో అబే, యోషిహిడే సుగా, ఫ్యుమియో కిషిడా, షిగేరు ఇషిబా ప్రధాని పదవిని అధిష్ఠించారు. అమెరికాలో.. బరాక్ ఒబామా, ట్రంప్ (రెండుసార్లు), జో బైడెన్ అధ్యక్షులయ్యారు. లెక్కకు ముగ్గురేగానీ.. ప్రభుత్వాలు నాలుగు మారినట్లు. శ్రీలంకలోనూ మహింద రాజపక్స, మైత్రీపాల సిరిసేన, గొటబాయ రాజపక్స, రణిల్ విక్రమసింఘే, అనురకుమార దిసనాయకె.. ఇలా ఐదుగురు అధ్యక్షులు మారారు. ఇక.. సోషల్ మీడియా పోస్టులో వైరల్ అవుతున్నట్లు మోదీ ప్రజాదరణ ఇప్పటికీ 70% ఉందా అంటే.. అమెరికాకు చెందిన బిజినెస్ ఇంటెలిజెన్స్ సంస్థ 'మార్నింగ్ కన్సల్ట్' ఈ ఏడాది జూలైలో నిర్వహించిన 'మోస్ట్ పాపులర్ లీడర్ ఇన్ ద వరల్డ్' సర్వేలో 75% అప్రూవల్ రేటింగ్‌తో మోదీ అగ్రస్థానంలో నిలిచారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికలోనూ ఓట్ల చోరీ

న్యూఢిల్లీ/రాయ్‌బరేలీ



ఉపరాష్ట్రపతి ఎన్నికలో కూడా ఓట్ల చోరీ జరిగిందని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కు అనుకూలంగా 'ఇండీ' కూటమి నుంచి క్రాస్ ఓటింగ్ జరగడంపై బుధవారం రాయ్‌బరేలీలో ఓ ఆంగ్ల చానల్ ప్రతినిధి ఆయన్ను ప్రశ్నించగా.. బీజేపీ దేశవ్యాప్తంగా ఓట్లు దొంగిలిస్తోందని ఆయన బదులిచ్చారు. ఓట్ల దొంగ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. మరోవైపు, ఉపరాష్ట్రపతి ఎన్నికలో 'ఇండీ' కూటమి అభ్యర్థి సుదర్శన్‌రెడ్డికి అనుకున్నదాని కంటే తక్కువ ఓట్లు రావడంపై కాంగ్రెస్ అసంతృప్తిగా ఉంది. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్), ఉద్ధవ్ శివసేన, డీఎంకే ఎంపీల్లో కొందరు క్రాస్‌ఓటింగ్‌కు పాల్పడ్డారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై విచారణ జరపాలని కాంగ్రెస్ నిర్ణయించింది. మహారాష్ట్ర నుంచి 7 ఓట్లు ఎన్డీఏకి క్రాస్ అయినట్లు సమాచారం. కాంగ్రెస్ నుంచి నలుగురు, ఉద్ధవ్ సేన నుంచి ముగ్గురు రాధాకృష్ణన్‌కు ఓటేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన తమిళనాడువాసి కావడంతో.. కొందరు డీఎంకే సభ్యులు కూడా ఆయనకు ఓటేసి ఉంటారని తెలుస్తోంది.

# కర్ఫ్యూ గుప్పిట నేపాల్

కాఠ్‌మాండూ

ప్రభుత్వ నేతల అవినీతిపై నేపాల్‌లో చెలరేగిన హింస సద్దుమణిగింది. తీవ్ర హింసాత్మక ఘటనలు జరిగిన మంగళవారమే ప్రధాని కేపీ శర్మ ఓలిసహా మంత్రులు రాజీనామా చేయడంతో బుధవారం ఆందోళనకారులు శాంతించారు. దీనికితోడు సైన్యం నిషేధాజ్ఞలు విధించడంతోపాటు కర్ఫ్యూను అమల్లోకి తేవడంతో వీధుల్లోకి ఎవరూ రాలేదు. ఇక తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ముగ్గురి పేర్లు తెరపైకి వచ్చాయి. వారికి జెన్–జెడ్ ఆమోదం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇదే అదనుగా దేశంలోని పలు జైళ్ల నుంచి 7,000 మంది ఖైదీలు పరారయ్యారు. ఇక త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అధికారులు తెరిచారు. అయితే భారత్ నుంచి వెళ్లే విమానాలన్నీ రద్దయ్యాయి. దేశంలో శాంతి భద్రతల బాధ్యతలను మంగళవారం రాత్రి నుంచే చేపట్టిన సైన్యం.. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకూ దేశవ్యాప్తంగా నిషేధాజ్ఞలు విధించింది. సాయంత్రం 5 నుంచి గురువారం ఉదయం 6 వరకూ కర్ఫ్యూ అమల్లో ఉంటుందని ప్రకటించింది. కాఠ్‌మాండూ వీధుల్లో బుధవారం సైన్యం కవాతు నిర్వహించింది. ప్రజలెవరూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించింది. దీంతో వీధులన్నీ బోసిపోయాయి. ఎటువంటి ఆందోళనలు నిర్వహించినా, విధ్వంసాలు, గృహ దహనాలకు పాల్పడ్డా, వ్యక్తులపై దాడులు చేసినా, ఆస్తులకు నష్టం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఒక ప్రకటనలో సైన్యం హెచ్చరించింది. ఇదే అదనుగా అత్యాచారాలూ జరిగే ప్రమాదముందని, అటువంటి వాటిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేసింది. నేపాల్‌లో చిక్కుకుపోయిన విదేశీ పర్యాటకులు సమీపంలోని పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని సూచించింది. అల్లర్లను అదనుగా తీసుకుని నేపాల్‌లోని వివిధ జైళ్ల నుంచి 7,000 మంది ఖైదీలు పరారయ్యారు. పశ్చిమ నేపాల్‌లోని జువైనల్ హోంలో జరిగిన ఘర్షణలో ఏడుగురు జువైనల్స్ మరణించారు. ఖైదీల పరారీ సందర్భంగా పలు జైళ్లలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఒక్క జుంప్కా జైలు నుంచే 1,575 మంది ఖైదీలు పరారయ్యారు.

అల్లర్ల కారణంగా మంగళవారం మూసివేసిన త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని బుధవారం సాయంత్రం తెరిచారు. వివరాల కోసం సంబంధిత విమానయాన సంస్థలను ప్రయాణికులు సంప్రదించాలని విమానాశ్రయ మేనేజ్‌మెంట్ సూచించింది. అయితే భారత్‌నుంచి వెళ్లే విమానాలన్నీ బుధవారమూ రద్దయ్యాయి. ఇందులో ఎయిరిండియా, ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, స్పైస్‌జెట్ ఉన్నాయి.

**భారతీయ పర్యాటకుల పాట్లు**

విమానాలు రద్దు కావడంతో నేపాల్‌లో పలువురు భారతీయ పర్యాటకులు చిక్కుకుపోయారు. చాలా మంది హోటళ్లలోనే ఉండిపోయారు. ఒక్క హోటల్‌లోనే 150 మంది భారతీయులు ఉన్నారు. అందులో 20 మంది బెంగళూరుకు చెందినవారు. నేపాల్ పరిస్థితుల నేపథ్యంలో ఉత్తరాఖండ్ సరిహద్దు ప్రాంతాల్లో అప్రమత్తత ప్రకటించారు.

దిల్లీ–కాఠ్‌మాండూ బస్సు సర్వీసు రద్దయింది. ఈ బస్సు 1,167 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది.

నేపాల్‌లో మళ్లీ రాజరికాన్ని తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నది లెఫ్ట్‌పార్టీల ఆందోళన.

**నిరసనకారుల డిమాండ్లివే..**

ఆందోళనలతో ప్రభుత్వాన్ని కూలదోసిన జెన్–జెడ్ ఉద్యమకారులు తమ డిమాండ్లను వెల్లడించారు. రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చాలని, లేదంటే సవరణలు చేసి ప్రభుత్వ పాలనలో సంస్కరణలు తీసుకురావాలని డిమాండు చేశారు. 3 దశాబ్దాలుగా రాజకీయ నేతలు దోచుకున్న ఆస్తులపై దర్యాప్తు చేపట్టాలని కోరుతున్నారు. ఈ ఆందోళనల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని అధికారికంగా అమరులుగా గుర్తించి, వారికి గౌరవంతోపాటు సాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నిరుద్యోగం, వలసలు, సామాజిక అన్యాయం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరుతున్నారు. 'ప్రస్తుతం ఉన్న హౌజ్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌ను వెంటనే రద్దుచేయాలి. వెంటనే ఎన్నికలు నిర్వహించాలి. విద్య, వైద్యం, న్యాయం, భద్రత, కమ్యూనికేషన్లలాంటి కీలక రంగాల్లో మార్పులు తీసుకురావాలి' అని డిమాండు చేస్తున్నారు.

**తాత్కాలిక ప్రభుత్వాధినేత రేసులో..**

నేపాల్‌లో తాత్కాలిక ప్రభుత్వాధినేత రేసులో మాజీ చీఫ్ జస్టిస్ సుశీల కర్కి, కాఠ్‌మాండూ మేయర్ బాలేంద్ర షా, విద్యుత్తు బోర్డు మాజీ సీఈవో కుల్మన్ ఘీసింగ్ పేర్లు వినిపిస్తున్నాయి. ఇందులో కర్కి నేపాల్ అత్యున్నత న్యాయస్థానానికి సీజేగా పనిచేసిన ఏకైక మహిళ కావడం విశేషం. ఇక బాలేంద్ర షా.. బెంగళూరులో ఉన్నత విద్యను అభ్యసించారు. తాత్కాలిక నేత ఎంపికలో అధ్యక్షుడికి, జెన్–జెడ్‌కు సహకరిస్తామని నేపాలీ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.

**తెలంగాణ పౌరుల కోసం హెల్ప్‌లైన్**

నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ పౌరులకు సహాయ, సహకారాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం దిల్లీలోని తెలంగాణ భవన్‌లో అత్యవసర హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసింది. నేపాల్‌లో తెలంగాణ వారు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే భవన్‌లోని వందన (o91 9871999044), రక్షిత్‌నాయక్ (o91 9643723157), సీహెచ్ చక్రవర్తి (o91 9949351270)లను సంప్రదించవచ్చని తెలంగాణ భవన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణ పౌరులు అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని సూచించింది.

**నేపాల్ నుంచి భారతీయులను తీసుకొస్తాం: రామ్మోహన్**

దిల్లీ: నేపాల్‌లో చిక్కుకుపోయిన భారతీయులను తీసుకొచ్చేందుకు ఎయిరిండియా, ఇండిగో కాఠ్‌మాండూకు అదనపు విమానాలను నడపనున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఛార్జీలను అధికంగా మోపవద్దని ఆయా సంస్థలను ఆదేశించామన్నారు.



## ఆందోళన వద్దు

-మొదటిపేజీ తరువాయి

సభలో పాల్గొనాల్సి ఉన్నా, సీఎం ఆదేశాలతో దాన్ని రద్దు చేసుకున్నారు. ఆర్టీజీఎస్ సెంటర్‌లో ప్రత్యేక వార్‌రూం ఏర్పాటు చేసి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌తో పాటు ఢిల్లీలోని ఏపీ భవన్ అధికారి అర్జా శ్రీకాంత్, రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారులు కార్తికేయ మిశ్రా, ముఖేశ్ కుమార్ మీనా, కోన శశిధర్, అజయ్ జైన్, హిమాన్షు శుక్లా, జయలక్ష్మి తో మంత్రి పరిస్థితిని సమీక్షించారు. నేపాల్‌లో చిక్కుకున్న బాధితులను సంప్రదించి, వారి ఆహారం, భద్రత కు సంబంధించిన సమాచారం తెలుసుకున్నారు. సుమారు 217 మంది ఏపీ వాసులు నేపాల్‌లో చిక్కుకున్నట్టు గుర్తించామని, వారిలో విజయనగరం, విశాఖపట్నంకు చెందిన 76 మంది, కర్నూలు నుంచి 22 మంది, మిగిలిన వారు ఇతర జిల్లాల వాసులని వివరించారు. వీరిలో 118 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. వారందరినీ ప్రత్యేక విమానంలో విశాఖకు తీసుకువచ్చేలా చూడాలని సీఎస్ విజయానంద్‌ను లోకేశ్ కోరారు. గురువారం ఉదయం 6గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉన్నందున, మధ్యాహ్నం నుంచి చిక్కుకుపోయిన వారిని తరలించే అవకాశం ఉందని తెలిపారు. ఢిల్లీలో 218 సీట్ల సామర్థ్యం ఉన్న ఇండిగో విమానాన్ని సిద్ధంగా ఉంచామని చెప్పారు.

**లోకేశ్ వీడియో కాల్**

కఠ్మాండూలోని రాయల్ కుసుమ్ హోటల్‌లో తలదాచుకున్న రోజారాణి, సూర్యప్రభ(విశాఖ), పశుపతి ఫ్రంట్ హోటల్‌లో చిక్కుకుపోయిన మాచర్ల హేమసుందరరావు, దామర్ల నాగలక్ష్మి(మంగళగిరి)తో లోకేశ్ వీడియో కాల్‌లో మాట్లాడారు. మంగళవారం తాము ప్రయాణిస్తున్న బస్సుపై ఆందోళనకారులు దాడి చేశారని బాధితులు వాపోయారు. ఆందోళన చెందవద్దని, క్షేమంగా రాష్ట్రానికి తీసుకువస్తామని లోకేశ్ వారికి భరోసా ఇచ్చారు. ప్రతి రెండు గంటలకోసారి బాధితులతో అధికారులు మాట్లాడుతూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటున్నారు. అనంతపురం సభలో ఉన్న మంత్రులు అనిత, కందుల దుర్గేశ్ హుటాహుటిన అమరావతికి వచ్చి లోకేశ్‌తో పాటు సమీక్షలో పాల్గొన్నారు.

**నేటి సాయంత్రానికి తెస్తాం: లోకేశ్**

నేపాల్‌లోని కఠ్మాండూ నుంచి ప్రత్యేక విమానంలో ఏపీ వాసులను గురువారం సాయంత్రానికి విశాఖపట్నం, కడప తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు లోకేశ్ చెప్పారు. అక్కడినుంచి వారిని స్వస్థలాలకు క్షేమంగా తరలించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. దీనిపై కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడుతోనూ మాట్లాడినట్లు తెలిపారు. బుధవారం రాత్రి రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నేపాల్‌లో ఉన్న ఏపీకి చెందిన వారిని సురక్షితంగా తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఢిల్లీలోని ఏపీ భవన్‌లో అత్యవసరంగా ఒక విభాగం ఏర్పాటుచేసి బాధితులను సంప్రదించాం. వారిని వెనక్కి తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానం గురువారం మధ్యాహ్నం కఠ్మాండూ ఎయిర్‌పోర్టుకు చేరుతుంది. అక్కడి నుంచి బయలుదేరి రెండున్నర గంటల్లో విశాఖ, తర్వాత 45 నిమిషాల్లో కడప విమానాశ్రయాలకు చేరుతుంది. ఎయిర్‌పోర్టు నుంచి వారందరినీ ఇంటికి తరలించే ఏర్పాట్లు ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. ప్రతి రెండు గంటలకు క్షేత్రస్థాయి పరిస్థితులను సీఎంకు వివరిస్తున్నామని చెప్పారు. ఈ విషయంలో తనకు చంద్రబాబు రోల్ మోడల్ అన్నారు. ఉత్తరాఖండ్‌లో వరదల సమయంలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు, మూడు విమానాలు ఏర్పాటు చేసి, తెలుగు వారందరినీ సురక్షితంగా తీసుకొచ్చారని లోకేశ్ గుర్తు చేశారు.

**ఢిల్లీలో ప్రత్యేక విమానం సిద్ధం**

నేపాల్‌లో చిక్కుకున్న ఏపీ వాసులను తరలించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వం, నేపాల్ అధికారుల సహకారంతో సమ గ్ర ప్రణాళికను సిద్ధం చేశారు. నేపాల్‌లో మొత్తం 217 మంది ఏపీ వాసులు గుర్తించారు. 173 మంది కఠ్మాండూలో, 22 మంది హెటౌడాలో, 10 మంది పోఖారాలో, 12 మంది నేపాల్–చైనా సరిహద్దు సమీపంలోని సిమికోట్‌లో ఉన్నారు. వీరి తరలింపునకు ప్రత్యేకంగా ఇండిగో విమానం ఢిల్లీలో సిద్ధం గా ఉంది. ఈ విమానం నేడు కఠ్మాండూ వెళ్తుంది. నేపాల్ సైన్యం భద్రత నడుమ ప్రయాణికులను విమానాశ్రయానికి తరలిస్తారు. సిమికోట్‌లోని 12 మందిని తొలుత నేపాల్ విమానయాన సంస్థ ద్వారా నేపాల్‌గంజ్(యూపీ సరిహద్దు)కు చేరుస్తారు. హెటౌడాలోని 22 మంది రక్సౌల్(బిహార్ సరిహద్దు) వైపు రోడ్డు ప్రయాణం ప్రారంభించారు. వీరంతా బుధవారం రాత్రికే రక్సౌల్ చేరుకుంటారు.

# బ్లాక్ మార్కెట్‌కు చంద్రబాబే భాగస్వామి

-మొదటిపేజీ తరువాయి

అధినేత వైఎస్ జగన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ట్మవైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో రైతులు రోడ్డెక్కడం ఎక్కడైనా చూశారా?. మా హయంలో రైతులకు ఇబ్బంది అనేదే రాలేదు. చంద్రబాబు సొంత జిల్లాలోనే రైతులు ఆగచాట్లు పడుతున్నారు. మా పాలనలో.. ఇప్పుడూ అదే అధికారులు ఉన్నారు. అప్పుడు రాని సమస్య.. ఇప్పుడు ఎందుకు వచ్చింది?. జగన్ అనే వ్యక్తి రైతులకు ఇబ్బంది కలగకూడదని ఆలోచించారు. ఇప్పుడు ఎరువుల దగ్గర కూడా స్కామ్‌లకు పాల్పడుతున్నారు. జెన్ ప్రారంభంలోనే ఎంత విస్తీర్ణం సాగు అవుతుంది. ఎంత మొత్తంలో ఎరువులు కావాలో తెలియదా?. చంద్రబాబు చెప్పినట్టు యూరియా సరఫలా జరిగిందా.?

రైతుల అవస్థలకు కారణం..

ఆర్బీకేలను నిర్వీర్యం చేశారు. ఈ క్రాప్ వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ప్రభుత్వం నుంచి వెళ్లాల్సిన ఎరువుల్ని టీడీపీ నేతలు దారి మళ్లించి.. అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. అధికంగా కేటాయించిన ఎరువుల్ని బ్లాక్ చేసి.. బ్లాక్‌లో అమ్మేసుకుంటున్నారు. చంద్రబాబే ఇందులో భాగస్వామి రైతులను పీడించి.. స్కామ్‌లు చేసి కింద నుంచి పైదాకా అందరూ పంచుకుంటున్నారు. దాచుకో.. దోచుకు. యూరియా విషయంలో రూ.250 కోట్ల స్కామ జరిగింది' అని ఆరోపించారు.

చిత్తశుద్ధి లేని చంద్రబాబు వల్లే..

మా హయాంలో గట్టి హెచ్చరికలు వెళ్లేవి. తప్పు చేయాలంటే భయపడేవాళ్లు. అందుకే ఇలాంటివి జరగలేదు. ఇప్పుడు చంద్రబాబే దగ్గరుండి స్కాంలు నడిపిస్తున్నారు. చంద్రబాబుకు రైతుల మీద చిత్తశుద్ధి లేదు. ఎవరి మీద చర్యలు లేవు. రైతుల జీవితాలతో చెలగాటమాడుతూ.. స్కాంలు చేస్తున్నారు.. వీళ్లు మనుషులేనా?. రైతులు ఇబ్బంది పడుతుంటే వాళ్ల తరఫున మాట్లాడకూడదా?. ఉల్లి, టమాటా, చీనీ పంటలకు గిట్టుబాటు ధర లేదు. రాష్ట్రంలో పరిణామాలు చూస్తుంటే అసలు ప్రభుత్వం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రైతులకు సున్నా వడ్డీ పథకం ఎత్తేశారు అని ఆరోపించారు. చంద్రబాబు ఎంత దుర్మార్గుడు అంటే ప్రభుత్వ ఆసుప్రతులు లేకుంటే ప్రైవేటు దోపిడీని ఆపేది ఎవరు? అని చంద్రబాబు సర్కార్‌ను ప్రశ్నించారు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్. చంద్రబాబు మూడుసార్లు సీఎం అయ్యారు. కనీసం ఒక్క ప్రభుత్వ ఆసుపత్రి అయినా తీసుకొచ్చారా?. మెడికల్ సీట్లు వద్దని లేఖ రాసిన ఏకైక ముఖ్యమంత్రి, దుర్మార్గుడు అయిన వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. 26 జిల్లాల్లో ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉండాలని ప్రయత్నించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిది అని చెప్పుకొచ్చారు. ఏపీలో మెడికల్ కాలేజీల అంశంపై వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ..'ప్రభుత్వ ఆసుపత్రులను నడపడం ప్రభుత్వం బాధ్యత. ప్రైవేటు దోపిడీకి చెక్ పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. వ్యవస్థలను ప్రభుత్వం పట్టించుకోకపోతే ప్రైవేట్ దోపిడీ విచ్చలవిడిగా జరుగుతుంది. ఆ దోపిడీని సామాన్యుడు భరించలేడు. అందుకే ప్రభుత్వం కొన్ని వ్యవస్థలను బాధ్యతగా తీసుకుంది. ప్రభుత్వ ఆస్పత్రులు, కళాశాలలు లేకపోతే పేదలు దోపిడీకి బలవుతారు. ఆర్టీసీ బస్సులను ప్రైవేట్ సంస్థలు నడిపిస్తే.. సామాన్యుడు బస్సు ఎక్కగలడా?. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు లేకపోతే పేదలు దోపిడీకి బలవుతారు. 2019కి ముందు చంద్రబాబు మూడుసార్లు సీఎం అయ్యారు. కనీసం ఒక్క ప్రభుత్వ ఆసుపత్రి అయినా తీసుకొచ్చారా?. 1923 నుంచి 2019 వరకు రాష్ట్రంలో మొత్తం 12 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవి. మేం వచ్చాక ప్రతీ జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ తేవాలని ప్రయత్నించాం. 26 జిల్లాల్లో ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఉండాలని ప్రయత్నించాం. ప్రభుత్వ మెడికల్ కాలేజీలతో.. ఉచితంగా ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుంది. ప్రైవేట్ దోపిడీకి చెక్ పడుతుంది అని అన్నారు.

చంద్రబాబు ఎంత దుర్మార్గుడు అంటే..

పులివెందుల మెడికల్ కాలేజీ 50 ఎంబీబీఎస్ సీట్లతో భర్తీకి అనుమతులు మంజూరయ్యాయి. చంద్రబాబు మాకు ఆ సీట్లు వద్దని లేఖ రాశారు. కేవలం పులివెందుల మెడికల్ కాలేజ్ అనే ఉద్దేశంతోనే అలా చేశారు. ఇలాంటి ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడైనా ఉంటాడా?. పేదవాళ్లకు, మధ్యతరగతి మంచి జరుగుతుందటే అడ్డుకుంటారా?. మానవత్వం ఉన్నోడెవడైనా ఇలా చేస్తాడా?. చం?ద్రబాబు సక్రమంగా పని చేసి ఉంటే.. ఈ ఏడాదిన్నర పాలనలో మరో నాలుగు మెడికల్ కాలేజీలు కూడా పూర్తి అయ్యేవి. రాబోయే విద్యా సంవత్సరానికి మరో నాలుగు కాలేజీలకు చెందిన పనులు దగ్గర పడి ఉండేవి వైఎస్సార్‌సీపీ హయాంలో 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చాం. పేదలకు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సేవలు అందించాలనుకున్నాం. ఇవి ప్రారంభమైతే.. పేద ప్రజలకు ఉచితంగా అత్యాధునిక వైద్యం అందుతుంది. మా హయాంలో ఒక్కొక్కటిగా తరగతులు ప్రారంభించాయి. ఎన్నికల నాటికే పాడేరు, పులివెందుల మెడికల్ కాలేజీలు ప్రారంభం అయ్యాయి. మా హయాంలో 17లో ఏడు మెడికల్ కాలేజీలను క్లాస్‌లతో సహా అందుబాటులోకి తెచ్చాం. ఏడు కాలేజీల్లో క్లాసులు ప్రారంభమయ్యాయి. 800 సీట్లు అప్పటికే భర్తీ కూడా అయ్యాయి అని చెప్పుకొచ్చారు.

**చంద్రబాబుకి సిగ్గుండాలి..**

ఆలోచన మాది.. ఆచరణ మాది.. భూముల, నిధుల సమీకరణ మాది.. అన్నీ రెడీ అయ్యాయి. మరి చంద్రబాబు ఎందుకు ముందుకు తీసుకెళ్లలేకపోతున్నారు?. మిగిలిన రూ.5 వేల కోట్ల పనులకు ఆర్థిక సాయం కూడా వచ్చింది. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితో కొన్ని లక్షల మందికి మేలు జరిగేది కదా. వైద్య విద్య కోసం జార్జియా, ఉక్రెయిన్ లాంటి దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చేది.

# ఏపీ సూపర్ హిట్

-మొదటిపేజీ తరువాయి

జనసేన, బీజేపీ పార్టీలకు చెందిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఈ భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. బుధవారం మద్యాహ్నం 3 గంటలకు సభా వేదికపైకి వస్తూనే కూటమి అగ్రనేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్, మాధవ్ లు సూపర్ సిక్స్ జెండాలతో ర్యాంప్ పైకి వెళ్లి పార్టీ శ్రేణులకు, ప్రజలకు అభివాదం చేశారు. జెండాలు ఊపుతూ ఉత్సాహ పరిచారు. ప్రతిగా ప్రజలు, పార్టీ శ్రేణుల నుంచి అమితమైన స్పందన కనిపించింది. ఈలలు వేస్తూ, జైసీబీఎన్, పవన్ కల్యాణ్ అంటూ నినాదాలతో విజయోత్సవ సభా ప్రాంగణం మార్మోగింది. అనంతరం మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబు రామరాజ్యం లక్ష్యంగానే కూటమి పరిపాలన సాగుతుందని ప్రకటించారు. సభా వేదిక నుంచి ఆటో డ్రైవర్లకు అనుకోని కానుకను ప్రకటించారు. దసరా రోజున ఆటో డ్రైవర్లందరి కి ఆర్థిక సాయం కింద రూ.15 వేల రూపాయల్ని అందిస్తామని స్పష్టం చేశారు. ఏటా ఈ మొత్తాన్ని ఆర్థికసాయంగా వారికి అందుతుందని స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ..

"అకుంఠిత దీక్షతో రాష్ట్రం కోసం పనిచేస్తున్నాం. ప్రజలకు న్యాయం చేయాలి.. రాష్ట్ర పునర్నిర్మాణం జరగాలన్నదే నా ఆలోచన పవన్ కల్యాణ్ ఆలోచన.

ప్రజల భవిష్యత్తే మాకు ముఖ్యం. రాష్ట్రానికి మంచి చేయాలనే మా సంకల్పానికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుంది. ప్రదాని నరేంద్ర మోదీ అన్ని విధాలలా అండగా ఉన్నారు. ఈ సభా వేదికగా ప్రధాని మోదికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మూడు పార్టీల కార్యకర్తలు, నేతలకు ఒకమాట చెపుతున్నా...మీరంతా కాలర్ ఎగరేసుకుని తిరిగేలా పాలన అందిస్తున్నాం. మనం పాలకులం కాదు. సేవకులం ..మనం పెత్తందారులం కాదు.. ప్రజల భవిష్యత్ కోసం పని చేసేవాళ్లం. అహంకారం, అవినీతి, అలసత్వం, అసంతృప్తి అనేది మన దరికి రానివ్వొద్దు. ఏ పొరపాటూ చేయొద్దు. జెండాలు మోసే మూడు పార్టీల కార్యకర్తలకు న్యాయం చేయడం మా బాధ్యత. ఐకమత్యంతో ఉండాలి...కలిసి ఉంటేనే మనకు బలం. పీ4 కార్యక్రమంలో అంతా భాగస్వాములు అవ్వాలని కోరుతున్నా...సమాజానికి కొంత తిరిగిద్దాం. రామరాజ్యం లాంటి పాలన ఇచ్చే బాధ్యత నాది, పవన్ కళ్యాణ్, మాధవ్ ది.

నా దృష్టిలో సీఎం అంటే చీఫ్ మినిస్టర్ కాదు...కామన్ మాన్. ఎమ్మెల్యేలు కూడా కామన్ మ్యాన్ లా ఉండాలి. ఎన్నికలకంటే మన పరపతి పెరిగింది.. ఇది శాశ్వతంగా ఉండాలి. లి ఎమ్మెల్యే తప్పు చేసినా.. కార్యకర్త తప్పు చేసినా... అధికారి తప్పు చేసినా... ప్రభుత్వానికే చెడ్డ పేరు. కూటమి పాలనలో సంక్షేమం సూపర్ హిట్..అభివృద్ధి సూపర్ హిట్. కలిసి పోటీ చేశాం. కలిసి గెలిచాం కలిసి పనిచేస్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

**సంక్షేమం అంటే ఓట్ల రాజకీయం కాదు**

గత పాలకులు ఓట్ల కోసమే సంక్షేమం చేశారని.. సంక్షేమం అంటే తాత్కాలిక అవసరం తీర్చడం కాదని సీఎం అన్నారు. ఈ విజయోత్సవ సభకు కారణమైన స్త్రీశక్తికి వందనం, యువత పోరాటాలకు వందనం, అండగా నిలిచిన అన్నదాతకు వందనం, ప్రతి తల్లికీ వందనం, కార్యకర్తల కష్టానికి, త్యాగానికి వందనం అని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై మాట్లాడుతూ" బాధ్యత గల ప్రభుత్వంగా ఇచ్చిన మాటను నెరవేర్చిందని చెప్పడానికే ఇక్కడకు వచ్చాం. నేపాల్ ఆందోళనల్లో 200 మంది తెలుగు వారు చిక్కుకుపోయారు. మంత్రి నారా లోకేష్ ఆర్టీజీఎస్ నుంచి పర్యవేక్షిస్తున్నందున సభకు రాలేకపోయారు. తెలుగువారిని స్వస్థలాలకు తీసుకవచ్చేలా ఆయన బాధ్యత తీసుకున్నారు. అన్ని వర్గాలతో చర్చించి 2024 ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలు తెచ్చాం. 2023, మే నెల 28న రాజమండ్రి మహానాడులో సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించాం. అదే సమయంలో కూటమి మేనిఫెస్టోతో ఎన్నికలకు వెళ్లి ప్రజా తీర్పు కోరాం. 2024 ఎన్నికలు చరిత్రను తిరగ రాశాయి. కనీ వినీ ఎరుగని రీతిలో 57 శాతం ఓట్ షేర్, 93 శాతం స్ట్రైక్ రేట్‌తో 164 అసెంబ్లీ సీట్లు గెలిపించారు. 21 లోక్‌సభ సీట్లు గెలుచుకున్నాం. ప్రతి పక్షానికి హోదా లేకుండా చేసిన మీకు అభినందనలు. గత ప్రభుత్వం ప్రజావేదిక కూల్చివేతతో పాలన మొదలు పెట్టి రాష్ట్రాన్ని అగాథంలోకి నెట్టివేసింది. రూ. 10 లక్షల కోట్ల అప్పులు, తప్పులు, పాపాలు, అక్రమాలు, వేధింపులు, దోపిడీలు, దౌర్జన్యాలు, మహిళలపై దురాగతాలు, అవినీతితో అంతటా అశాంతి, అభద్రత కలిగించారు. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలు నిలిపివేశారు. నిరుద్యోగం, గంజాయి, డ్రగ్స్ తెచ్చిపెట్టారు. 15 నెలలుగా అనేక సవాళ్లను అధిగమించి ఒక్కో అడుగు వేస్తూ రాష్ట్రాన్ని మళ్లీ గాడిన పెడుతున్నాం. నిర్వీర్యమైన వ్యవస్థలను సరిదిద్ది...మాట ఇచ్చినట్లు అన్ని పథకాలు అమలు చేస్తున్నాం. అందులో భాగంగానే పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలు మార్చే సూపర్ సిక్స్ అమలుచేశాం.

**సూపర్ సిక్స్ - బంపర్ హిట్**

"సూపర్ సిక్స్ అంటే హేళన చేశారు. పింఛన్ల పెంపు అంటే అసాధ్యం అన్నారు. పిల్లలందరికీ తల్లికి వందనం అంటే ట్రోల్ చేశారు. మెగా డీఎస్సీ అవ్వదన్నారు... దీపం వెలగదన్నారు... ఫ్రీ బస్సు కదలదన్నారు. ఇవన్నీ నిజం చేశాం. కోట్ల మంది లబ్ధి పొందారు. ఏ వ్యక్తి జీవితాన్ని అయినా, ఏ కుటుంబ స్థితిగతులను అయినా మార్చేది చదువు. ప్రతి పేద బిడ్డా చదవాలని 'తల్లికి వందనం' తీసుకువచ్చాం. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నా, పరిమితులు లేకుండా అందరికీ రూ. 15 వేలు చొప్పున అందించాం.

# విలుకానిపల్లిలో వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో ఉచిత మెగాకంటి వైద్య శిబిరం





## స్థానిక సర్పంచ్ గోపిరెడ్డి పావని వెంకటేష్ దంపతుల సౌజన్యంతో

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం సెప్టెంబర్ 10

మండలంలోని విలుకానిపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ గోపిరెడ్డి పావని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ చాంబర్ రాష్ట్రకార్యదర్శి గోపిరెడ్డి వెంకటేష్ యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో కంటి శుక్లాలు మరియు పొరలు ఉన్నవారికి డాక్టర్ ఎన్ టి ఆర్ వైద్య సేవ పథకం ద్వారా కంటి ఆపరేషన్లు చేసేందుకు సిద్ధం చేశారు. ఈ శిబిరంలో వాసన్ ఐ కేర్ పి ఆర్ ఓ రమేష్ ఆప్తోమెట్రిస్ట్ రామకృష్ణ టెక్నీషియన్ ఈశ్వర్ పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ సూర కత్తి శ్రీనివాసులు మల్లికార్జున్ శ్యాంసుందర్ గ్రామస్తులు పాల్గొన్నారు

# కోట పంచాయతీ పరిధిలో కరెంట్ కోతలకు అడ్డు ఆపు లేదా

- వేళాపాల లేని కరెంట్ కోతలతో విసిగిపోతున్నాం..కోట ప్రజలు
- కరెంట్ ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో ఎవ్వరికి అంతుచిక్కని వైనం
- ఫోన్ చేస్తే కనీసం ఫోన్ ఎత్త లేని పరిస్థితులలో కోట లైన్ మెన్
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వ్యాపారస్తులు, దుకాణదారులు

కోట స్వర్ణసాగరం సెప్టెంబర్ 10




కోట మండలం కోట పంచాయతీ పరిధిలో కరెంట్ కోతలకు అడ్డు ఆపు లేకుండా పోతుందని ఈ కరెంట్ కోతల తో వ విసిగిపోతున్నామని కోట పంచాయతీ ప్రజలు వా పోతున్నారు. కరెంట్ ఏ సమయంలో పోతుందో ఏ సమయంలో వస్తుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో ఉండవలసి వస్తుందని కోట ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .కరెంట్ కోతల సమయంలో కోట విద్యుత్ సబ్ స్టేషన్ లైన్ మెన్ కి ఫోన్ చేస్తే కనీసం ఫోన్ ఎత్తడం లేదని ఒకవేళ ఫోన్ ఎత్తిన సరైన సమాధానం ఇవ్వడం లేదని కోట ప్రజలు అస్పహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ కరెంట్ కోతల వల్ల వ్యాపారస్తులు, దుకాణదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని వెంటనే సంబంధిత విద్యుత్ పై అధికారులు స్పందించి కరెంట్ కోతలను సవరించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోట పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

# పి కొత్తకోట జడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి





పూతలపట్టు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 10

పూతలపట్టు మండల సమీపానగల పి కొత్తకోట ఆదర్శ ప్రాథమిక పాఠశాల జడ్పి ఉన్నత పాఠశాలను ప్రత్యేక అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి బుధవారంఆకస్మికంగా తనిఖీ చేశారు విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారుఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలలో మెనూ ప్రకారంగా పిల్లలకు రుచికరమైన భోజనం అందించాలి పాఠశాల ఆవరణమునందు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు చిన్ననాటి అలవాటులు చిర కాలముండునట్లు విద్యార్థులకు తెలియజేశారుఅదేవిధంగా విద్యార్థులతో పాటు మధ్యాహ్నం భోజనం కలిసి భుజించారు పాఠశాల విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# అక్కంపేట గిరిజన కాలనీలో పారిశుధ్య పనులు

## జనసేన పార్టీ స్ఫూర్తి

మనుబోలు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 10



మండలంలోని అక్కంపేట గిరిజన కాలనీలో సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు బుధవారం పారిశుధ్య పనులు చేపట్టారు పంచాయతీ కాలువలలో బ్లీచింగ్ చల్లించారు.ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు

# సారాయి తయారీకి బెల్లం మరియు పటిక రవాణా చేస్తున్న ఆటో పట్టివేత

స్వర్ణసాగరం డోర్నకల్ సెప్టెంబర్ 10



మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గార్ల మండలం ముల్కనూరు గ్రామ శివారులో నా టు సారాయి తయారీకి బెల్లం మరి యు పటిక రవాణా చేస్తున్నటు వంటి చిన్న కిష్టపురం గ్రామానికి చెందిన భూక్య కుమార్ ను అదు పులోకి తీసుకొని ఒక ఆటో మరి యు 600 కిలోల బెల్లం 50 కేజీల పటిక మరియు ఐదు లీటర్ల నాటు సారాయి సీజ్ చేసి భూక్య కుమార్ పై కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి దాడులలో ఎక్సైజ్ సీఐ జి. చిరం జీవి, ఎస్ఐ అశోక్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మధు, రవి,రాజు వెంకటనర్సయ్య,భవాని పాల్గొన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# ప్రీ ప్రైమరీ పై జిల్లా కలెక్టర్ కు అపస్మా నేతలు విజ్ఞప్తి



నెల్లూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 10

అపస్మా జిల్లా అధ్యక్షుడు నేలనూతల శ్రీధర్ కలెక్టర్ దృష్టికి ప్రీ ప్రైమరీ ప్రభుత్వ గుర్తింపు కు సంబంధించిన ప్రధాన సమస్యను తీసుకొచ్చి వివరించారు. ఈ సమస్యను జిల్లా విద్యాశాఖ అధికారికి చెబుతానని చెప్పినట్లు శ్రీధర్ తెలిపారు. నెల్లూరు సిటీ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధాన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంలో ఈ సమస్యను ప్రస్తావించారు. దీనికి సంబంధించిన స్టేట్ జిల్లా లెటర్లను అందజేశారు ఈ కార్యక్రమంలో సిటీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి కార్యదర్శులు రమేష్ వైస్ ప్రెసిడెంట్ హరినాథ్ కరస్పాండెన్స్ శంకర్ నరేష్ పాల్గొన్నారు

# A.P లో మొదటిసారిగా క్లాస్ రూమ్ లో ఏఐ టెక్నాలజీ.




కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 10

కనిగిరి ఐడియల్ కంప్యూటర్ నందు ఆంధ్రప్రదేశ్ లో మొట్టమొదటిసారిగా తరగతి గదిలో ఏఐ టెక్నాలజీని ప్రవేశపెడుతున్నామని డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు .ఎప్పుడు స్టడీస్ కి అంకితం అయ్యే పిల్లలు, చదువును దృశ్య రూపంలో చూస్తూ ఎంజాయ్ చేస్తూ అనేక విషయాలను తెలుసుకుంటారు.ఇది పిల్లలకు నిజమైన సైన్స్ ఎలా ఉంటుందో చూపిస్తుంది. అసలు జంతువు ఎలా ఉంటుంది, అది ఏమేమి చేస్తుంది, పిల్లలు కోరుకున్న జంతువులు,పక్షులు కళ్ళ ముందు ప్రత్యక్షమైతాయి. పిల్లలతోనే ఉన్నట్టు పిల్లలతో నడుస్తున్నట్లు అన్ని పనులు చేస్తాయి, పిల్లలు తమతో నడుస్తున్న జంతువులను తమతో ఉన్న పక్షులను చూసి ఆశ్చర్యానికి లోనై పూర్తిగా ఎంజాయ్ చేస్తారు. ఆకాశంలో ఎగిరే విమానాలు సైతం పిల్లల ముందుకు తీసుకొని రావచ్చు, అవి వాళ్ళ పైనుంచి పోతున్నట్టుగా కూడా చేయవచ్చు. మొక్కల గురించి జంతువుల గురించి అన్ని రకాల మొక్కలు అన్ని రకాల జంతువులు, మానవుని శరీర భాగాలు కళ్ళ ముందే ప్రత్యక్షమై పిల్లలను అలరిస్తాయి. ఏఐ టెక్నాలజీ ద్వారా సాంకేతిక విద్యను క్లాస్ రూమ్ లోకి తీసుకొని రావటం దీని ప్రత్యేకత.దీని ద్వారా పిల్లలకు మానసిక ఆనందాన్ని కల్పించవచ్చని మరియు పిల్లలు పాఠాలపై ఆసక్తి చూపేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది ఈ టెక్నాలజీ అని వివరించారు. ఈ శిక్షణను నేర్చుకోవడానికి ఎల్కేజీ నుంచి పదవ తరగతి విద్యార్థుల వరకు అర్హులు అని తెలిపినారు.అడ్మిషన్లు జరుగుచున్నవి కనుక పూర్తి వివరాలకై 9441126340 సంప్రదించండి.

# ఏపీఎస్ఆర్టీసీ డిపో అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి



కనిగిరి స్వర్ణసాగరం సెప్టెంబర్ 10

కనిగిరి ఏపీఎస్ఆర్టీసీ డిపో అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేయవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.బుధవారం కనిగిరి ఆర్టీసీ డిపో పరిశీలనకు విచ్చేసిన ప్రజా రవాణా శాఖ కమిషనర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ ద్వారక తిరుమలరావు మరియు నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డిని కనిగిరి ఆర్టీసీ డిపోలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించి,కనిగిరి ఆర్టీసీ డిపో చాలా పురాతనమైనందున మరియు ఆదాయంలో వచ్చే డిపోలల్లో అగ్రగామిగా ఉన్నది.కనుక ఆర్టీసీ డిపో పై ప్రత్యేక దృష్టి వహించి ప్రత్యేక నిధులు మంజూరు చేసి గ్యారేజీలోని ప్రాంగణమును సిమెంట్ కాంక్రీట్ తో పూర్తి చేయాలన్నారు.యాత్ర ప్రదేశాలైన తిరుపతి మరియు శ్రీశైలం లాంటి ప్రాంతాలకు బస్సులు ఏర్పాటు చేసి డిపో అభివృద్ధికి సహకరించాలని లిఖిత పూర్వకంగా కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా 6 వ మహాసభ

## జిల్లా అధ్యక్షురాలిగా తమ్మిరెడ్డి రేవతి నియామకం



నెల్లూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 10

ఏపీ మధ్యాహ్నం భోజనకార్మికులసమా వేశం సిఐటియు నెల్లూరు జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ మహాసభలలో నూతనంగా తోటపల్లి గూడూరు మండలం నుండి మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షురాలుగా తమ్మిరెడ్డి రేవతి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా తోటపల్లి గూడూరు మం డల కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడుతూ రేవతి గారు మధ్యాహ్న భోజన కార్మికుల సమ స్యలపై,మెనూ చార్జీల పెంపుకై ప్రతి నెల బిల్లుల సాధనకై, జిల్లాలోని భోజన కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి భోజన కార్మికుల యూనియన్ ముందుకు తీసుకుపోయే దానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మధ్యాహ్నం భోజన కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తమ్మిరెడ్డి రేవతి మాట్లాడుతూ జిల్లా అధ్యక్షురాలుగా జిల్లాలోని అన్ని మండలాల భోజన కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని నాకు ఇచ్చిన ఈ అధ్యక్ష పదవిని సార్ధకత చేసుకుంటానని ఈనెల 13, 14 తేదీలలో అనంతపురం జిల్లా లో జరిగే 5వ రాష్ట్ర మహాసభలకు నెల్లూరు జిల్లా నుండి భోజన కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఐరాల అడ్మినిస్ట్రేషన్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన యుస్.ఎం. భువనేశ్వరి



ఐరాల, సెప్టెంబర్ 10 స్వర్ణ సాగరం

ఐరాల అడ్మినిస్ట్రేషన్ అధికారిగా యాస్. ఎం. భువనేశ్వరి బాధ్యతలు చేపట్టారు. ఐరాల బుధవారం ముఖ్య కార్యదర్శి నిర్వహణ అధికారి జిల్లా ప్రజా పరిషత్ చిత్తూరు వారి ఆదేశాల మేరకు యాస్.ఎస్. భువనేశ్వరి అడ్మినిస్ట్రేషన్ అధికారి ప్రజా పరిషత్ ఐరాల మండలం పరిషత్ అభివృద్ధి అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు మరియు ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉంటూ బాధ్యత నిర్వహిస్తానని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడానికి కృషి చేస్తానని తెలియజేశారు.

# గణనాధుని సేవలో ఆలయ పునర్నిర్మాణ బంగారు వాకిలి వెండి వాకిలి దాత గుత్తికొండ శ్రీనివాస్ దంపతులు



కాణిపాక, సెప్టెంబర్ 10 స్వర్ణ సాగరం

కాణిపాకం గణనాధుని సేవలో ఆలయ పునర్నిర్మాణ వెండి వాకిలి బంగారు వాకిలి దాత గుత్తికొండ శ్రీనివాస్ దంపతులు . కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్న ఆలయ పునర్నిర్మాణ, బంగారు వాకిలి, వెండి వాకిలి దాత గుత్తికొండ శ్రీనివాస్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

# చంద్రప్రభ వాహన సేవలో దేవాదాయ శాఖ మాజీ ఎడిసి జి. కేసులు

## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ ఏ డి సి జి. కేశవులు



కాణిపాకం, సెప్టెంబర్ 10 స్వర్ణ సాగరం

కాణిపాకం చంద్ర ప్రభ సేవలో దేవాదాయ శాఖ మాజీ ఏడిసి జి. కేసులు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం చంద్రప్రభ వాహన సేవ సందర్భంగా దేవాదాయ శాఖ మాజీ ఎడిసి జి.కేసువులు ఆధ్వర్యంలో స్వామివారికి పట్టువస్త్రములు సమర్పించడం జరిగింది, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.

# శ్రీసిటీ నర్సరీలో చిన్మయా విద్యార్థుల విజ్ఞాన యాత్ర







శ్రీసిటీ,స్వర్ణ సాగరం సెప్టెంబర్ 10, 2025:

విజ్ఞాన యాత్రలో భాగంగా చిన్మయ విద్యాలయ విద్యార్థులు బుధవారం శ్రీసిటీ నర్సరీని సందర్శించారు. 2వ తరగతికి చెందిన 108 మంది విద్యార్థులు విచ్చేయగా, శ్రీసిటీ ఉద్యానవన అధికారి పవన్ కుమార్ వారికి నర్సరీ లోని వివిధ మొక్కలు, వాటి విశిష్టత గురించి వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నర్సరీ ఆవరణలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి, స్వామిని దర్శించుకున్నారు. ఆలయం ముందు ఆసీనులై భక్తి శ్రద్ధలతో భగవద్గీతలోని 15వ అధ్యాయం 'పురుషోత్తమ ప్రాప్తియోగం' పారాయణం చేశారు. శ్రీసిటీ నిర్వాహకులు స్వామివారి తీర్థ, అన్న ప్రసాదాలు అందజేశారు. శ్రీసిటీ నర్సరీకి విజ్ఞాన యాత్రకు విచ్చేసిన తమ విద్యార్థులకు నర్సరీ ఆవరణలో పచ్చదనం నిండిన చల్లని ఆహ్లాదకర, ఆ ధ్యాత్మిక వాతావరణం ఎంతో హాయిని, సరికొత్త అనుభూతిని ఇచ్చిందని స్కూల్ ఉపాధ్యా యులు పేర్కొన్నారు. సందర్శ నకువీలుగా అన్ని వసతులు ఎ మకూర్చి తమకు అవకాశం క ల్పించిన శ్రీసిటీ యాజమాన్యా నికి కృతజ్ఞతలు తెలిపారు.

# మధ్యంతర భృతి 30 శాతం ప్రకటించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) డిమాండ్





తవణంపల్లె, స్వర్ణసాగరం సెప్టెంబర్ 10 :

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలంటూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టియు) ఆధ్వర్యంలో మంగళవారం తవణంపల్లె మండల పరిధిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం తవణంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అరగొండ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, వెంగంపల్లె, తొడతర, కృష్ణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినా వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) అమలు చేయకపోవడం ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి కలిగిస్తోందని తెలిపారు. వెంటనే పీఆర్సీకి చైర్పర్సన్ నియమించి, పీఆర్సీ అమలు జరిగే వరకు తాత్కాలికంగా ముప్పై శాతం మధ్యంతర ఉపశమనం (ఐఆర్) మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలు వెంటనే మంజూరు చేయాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు గత సంవత్సరం నుండి నిలిచిపోయిన గ్రాట్యూటీ చెల్లింపులు జరపాలని కోరారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మెమో నంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ఎంటిఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసి వారి పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం దసరా సెలవులు మహాలయ అమావాస్య మరుసటి రోజు నుండి ఇస్తున్నట్లు గుర్తుచేసి, ఈ సంవత్సరం కూడా సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 3 వరకు పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టియు నాయకులు బాలాజీ, మండల అధ్యక్షుడు మధుబాబు, ప్రధాన కార్యదర్శి భువనేశ్వర్ రెడ్డి, సంఘ నాయకులు సుధాకర్ రెడ్డి, ఢిల్లీ ప్రసాద్, వినాయక రెడ్డి, చేతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సంకటహర గణపతి వ్రతం



కాణిపాకం, సెప్టెంబర్ 10 స్వర్ణ సాగరం

వైభవంగా నిర్వహించిన సంకటహర గణపతి వ్రతం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం ఆస్థాన మండపం నందు బుధ వారం సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీ స్వామివారికి వైభవంగా ఉదయం మరియు సాయంత్రం సంకటహర గణపతి వ్రతం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , డి.ఎస్.పి సాయినాథ్, ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు , టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాలాజీ నాయుడు, చిట్టిబాబు, అర్చకులు, వేద పండితులు, పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ప్రసన్నను కలిసిన మాజీ మంత్రికాకాణి



నెల్లూరు స్వర్ణ సాగరం సెప్టెంబర్ 10

మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి కోవూరు సమన్వయకర్త నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని మాజీ మంత్రి ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులుకాకాణిగోవర్ధన్ రెడ్డి ఆయన నివాసంలో కలిసి పరామర్శించారుఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ కేసులు పెట్టి వేధించినంతమాత్రాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కానీ కార్యకర్తలు కానీ ఎవరు భయపడరని పేర్కొన్నారు.ఎంత అణగతొక్కాలని చూస్తే అంత ఎదురు తిరుగుతామని హెచ్చరించారు

# రైజ్డ్ బెడ్ వరి మోడల్అనంతపురం డి.పి.ఎం లక్మా నాయక్



స్వర్ణ సాగరం ఓజిలి సెప్టెంబర్ 10:


రైతులు పొలాల్లో దగ్గర రకరకాల ఏ.టి.ఎం, ఏ గ్రేడ్, డి.ఆర్.పి, వేరుశనగ మోడల్, కంది మోడల్ మరియు వినూత్న మోడల్స్ మీద ప్రతి నెల ట్రైనింగ్ తీసుకుని తిరుపతి జిల్లా ఓజిలి గూడూరు డివిజన్ ఓజిలి మండలం ఆర్మేనిపాడు యూనిట్ ఇనుగుంట గ్రామంలో డి.ఎం.ఎం.టి.వీర రాఘవయ్య పొలంలో డి.పి.ఎం షణ్ముఖం అడిషనల్ డి.పి.ఎం పట్టాభి రెడ్డి, ఆర్.టి.సి రవి చంద్ర ప్రసాద్ ఆదేశాల మేరకు రైజ్డ్, బెడ్, వరి మోడల్ వేయుట బుధవారం జరిగింది. ఆర్.టి.సి రవి చంద్ర ప్రసాద్ సిబ్బందికి,రైతులకు ఈ క్రింది విధంగా వివరించటం జరిగింది. సాధారణంగా రైతులు వరిలో ఎక్కువ నీరు పెట్టడం వల్ల మీథేన్ అనే విషవాయువు గాలిలోకి చేరడం, వరిలో పిలక శాతం తగ్గించడం జరుగుతుంది. అందువల్ల అతి తక్కువ నీటితో దేశీ వరి ప్రధాన పంట గా వివిధ ఆకుకూరలు, కాయకూరలు, గడ్డ జాతి మొక్కలతో కలిపి పండించ వచ్చని తెలిపారు.నాలుగు అడుగుల బెడ్ తీసి అడుగు వెడల్పు మరియు లోతు తీసి బెడ్ మీద ఎటు చూసిన తొమ్మిది ఇంచుల వ్యవధిలో రెండు దేశీ వరి విత్తనాలు అంగుళం లోతులో ఉండేటట్లు చూడాలి. వరికి వరికి మధ్యలో ముల్లంగి, ఆకుకూరలు, కలుపు నివారణ మరియు అదనపు ఆదాయం కొరకు వేయవలెను. బెడ్ కి ఇరువైపులా బెండ, చిక్కుడు బెడ్, మీద అక్కడక్కడ అలసంద నాటు కోవాలని సూచించారు. ఈ విధంగా రైతులకు కూరగాయలు, ఆకుకూరలు, గడ్డ జాతి వేయడం వలన పంట వైవిధ్యత వల్ల ప్రధాన పంటకు ఎలాంటి చీడ–పీడలు రాకుండా ఎక్కువ పిలకలు వచ్చి నాణ్యమైన దిగుబడి పెరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ టీ సీ రవి చంద్ర ప్రసాద్,

వీర రాఘవయ్య, పెంచలయ్య డి.ఎం.ఎం.టి, తిరుమల ఎం.టి, రాజేష్ డిజిటల్ ఎం.టి, అజిత యామిని, చెంచమ్మ ఎల్.టు, శ్రావణి, సుమతి, మాధురి, భారతి ఎల్.త్రి, నాగరాజు, వెంకట రామయ్య, రైతులు

# చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చిన గణనాథుడు







కాణిపాకం , సెప్టెంబర్ 10 స్వర్ణ సాగరం

కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రత్యేక బ్రహ్మోత్సవాలు చంద్ర ప్రభ వాహనంపై కాణిపాకం గ్రామ పురవీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇచ్చిన గణనాథుడు. ఉబయదారులుకాణిపాకం చిన్నకాంపల్లి వడ్రంపల్లి కొత్తపల్లి చికరపల్లి తిరవనం పల్లి 44 బొమ్మసముద్రం అగరంపల్లి పుణ్య సముద్రం ఎగవ మారేడుపల్లి దిగు మారేడుపల్లి సంతపల్లి ఉత్తర బ్రాహ్మణ పల్లి కారకంపల్లి కాణిపాకపట్నం పై పల్లి సిద్ధంపల్లి గ్రామాల హరిజన వంశస్థులువారు ఉభయదారులగా వ్యవ హరించారు. ఈ మేరకు వారు ఉదయం వరుస తీసు కురాగా అర్చక స్వాములు స్వామి వారి మూలవిరాట్ కు పం చామృతం అభిషేకం నిర్వహించి చక్కగా అలంకరించి ధూప దీప నైవేద్యములను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. అలాగే రాత్రి ఉభయ దారులు గా ఉదయం వ్యవహరించినవారు వారుస్వామి ఉత్సవమూర్తులను అలం కార మండపంలో వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అలంకరించి చంద్రప్రభ వాహనం పై స్వామి అమ్మవార్లను ఉంచి మంగళ వాయి ద్యాలు వివిధ సాంస్కృతిక ప్రదర్శన నడుమ ఘనంగా గ్రామ మాడ వీధుల గుండా ఘనంగా ఊరేగింపును నిర్వహిం చారు. రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ఆలయ ఈవో పెంచల కిషోర్, డిప్యూటీ ఈవో సాగర్ బాబు, ఏ ఈ ఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండ పాణి , వాసు,టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిట్టిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్, ఆలయ అర్చకులు, వీరితోపాటు ఉభయ దారులు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి లో ఘనంగా సూపర్ 6 - సూపర్ హిట్ విజయోత్సవ సంబరాలు





కనిగిరి స్వర్ణ సాగరం సెప్టెంబర్ 10

కనిగిరిలో సూపర్ 6 %-%సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమం అమరావతి గ్రౌండ్స్ లో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు సూపర్ సిక్స్ విజయవంతం పై సంబరాలు నిర్వహించారు.ప్రత్యేకంగా ముగ్గుతో భారీ సూపర్ సిక్స్ సింబల్ వేసి మిఠాయిలు పంచుకున్నారు. ప్రధానంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం, స్త్రీ శక్తి పథకం,తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల ప్ల కార్డులు చేతబట్టి సంబరాలు చేశారు.సీఎం చంద్రబాబు మహిళలకు సంబంధించిన ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి తెలుగు మహిళలకు అన్నగా, తండ్రిగా నిలిచాడు అన్నారు.రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లగల నాయకుడు చంద్రబాబు మాత్రమే అని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనలతో రూపుదిద్దుకున్న సూపర్ 6 పథకాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారుప్రత్యేక ఆకర్షణగా బాబు సూపర్ 6 లోగోను వినూత్న రీతిలో తీర్చిదిద్దారు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు.ప్లకార్డులు చేతబట్టి, ఆనందం వ్యక్తం చేస్తూ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించి ఈ విజయోత్సవ సంబరాలు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వర్ణ రథం పై భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడు





కాణిపాకం,సెప్టెంబర్10స్వర్ణసాగరం

వైభవంగా స్వర్ణ రథం పై భక్తులకు దర్శనం ఇచ్చిన జననాథుడు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు బుధవారం రాత్రి సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీ స్వామివారికి వైభవంగా సాయంత్రం వైభవంగా ఆలయ మాడా వీధుల్లో స్వర్ణ రథోత్సవం జన సందోహం భక్తులతో అత్యంత వైభవంగా నిర్వహి ంచడం జరిగింది,ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఆలయ పునర్నిర్మాణ దాత గుత్తికొండ శ్రీనివాస్ , ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సూపరెంటెంట్లు కోదండపాణి, వాసు , టెంపుల్ ఇన్స్పెక్టర్లు బాలాజీ నాయుడు, చిట్టిబాబు, సీ.ఐ శ్రీధర్ నాయుడు, ఎస్సై నర్సింహులు యాదవ్ అర్చకులు, వేద పండితులు, ఉభయదారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భరతనాట్యంతో భక్తుల్ని అలరించిన షన్విక



కాణిపాకం, సెప్టెంబర్ 10 స్వర్ణ సాగరం

కాణిపాకం భరతనాట్యంతో భక్తుల్ని అలరించిన షన్విక. కాణిపాకం మంగళవారం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి బ్రహ్మోత్సవాలులో, ప్రత్యేక బ్రహ్మోత్సవాలులో భాగంగా మంగళవారం ఆస్థాన మండపంలో నిర్వహించిన భరతనాట్యం కార్యక్రమం లో ఐరాల మండలం వేదగిరి వారి పల్లి పంచాయతీ జనసేన పార్టీ వైస్ సర్పంచ్ తిరుమల హరినాథ్ కుమార్తె షన్విక భరతనాట్యంతో భక్తులను సంతోషపరిచింది. అనంతరం ఆలయ అధికారులు షన్విక కి ప్రశంసా పత్రం అందజేశారు, పలువురు షన్విక కి ప్రశంసలు కురిపించారు.ఈ కార్యక్రమంలో షన్విక, తల్లిదండ్రులు, డాన్స్ మాస్టర్, తోటి డాన్సర్లు పాల్గొన్నారు.

# కంటైనర్ ఢీకొని యువకుడు మృతి

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.సెప్టెంబర్ 10



బంగారుపాళ్యం మండల పరిధిలోని చెన్నై బెంగళూరు జాతీయ రహదారి మొగిలి వద్ద బుధవారం ఉదయం జరి గిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సం ఘటన చోటు చేసుకుంది వివ రాలు ఇలావుంది గంగవరం మండలంఅప్పిశెట్టి పల్లి గ్రా మం మామడుగు గ్రామం కు చెందిన వెంకటరమణారెడ్డి కుమారుడు పవన్ కుమారరెడ్డి 23 సంవత్సరాలు ఇతను ఓ ప్రవేట్ కంపిణిలో ఉద్యోగం చేస్తూ ఫైనాన్స్ వసూలు కోసం పలమనేరు నుండి బంగారుపాళ్యం వస్తుండగా మొగిలి ఘాట్ లో ముందర వెళుతున్న పవన్ కుమార్ రెడ్డి ద్విచక్ర వాహనన్న బ్రేక్ ఫైల్ అయిన కాంటైనర్ లారీ ద్విచక్ర వాహనాన్ని వెనక వైపు ఎక్కడం తో పవన్ కుమార్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందడంతో మృతదేహాన్ని పోస్ట్ మా ష్టం నిమిత్తం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పవన్ కుమార్ రెడ్డి తల్లి పద్మావతి పిర్యాదు మేరకు బంగారుపాళ్యం ఎస్సై ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# బదిలీ పై వెళుతున్న బంగారుపాళ్యం పంచాయతీ సచివాలయ ఉద్యోగులకు సన్మానం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.సెప్టెంబర్ 10

బంగారుపాళ్యం మేజర్ పంచాయతీ సచివాలయం నందు విధులు నిర్వహిస్తూ బదిలీ పై వెళుతున్న పంచాయతీ సెక్రెటరీ అవంతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు కిషోర్, క్రాంతి, వీఆర్వోలు అరుణ,పునీత్,వెల్ఫర్ అసిస్టెంట్లు దేవరాజులు, రెడ్డిరేఖ,అగ్రికల్చర్ సునీత, సెర్వేర్ తనుజ, మహిళ పోలీస్ శాంతి, డిజిటల్ అసిస్టెంట్ వాసంతి లను బుధువారం బంగారుపాళ్యం మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎం బి ఉమాదేవి కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కామరాజు ల ఆధ్వర్యంలో శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారుపాళ్యం సచివాలయం లో అందుబాటులో ఉండి ప్రజలకు అనేక సేవలు అందించిన సిబ్బందిని సన్మానించడం సంతోషం గా ఉందని బదిలీ పై వెళుతున్న ప్రజలకు అందుబాటలో ఉండి సేవలు అందించాలని వారు కోరారు

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక





## మనవడిని ఎత్తుకుని మురిసిపోతున్న మెగాస్టార్ చిరంజీవి

మెగా ఫ్యామిలీ ఇంటా సందడి నెలకొన్న విషయం తెలిసిందే. వరుణ్ తేజ్ – లావణ్య త్రిపాఠి దంపతులు నేడు తల్లిదండ్రులయ్యారు. బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో లావణ్య త్రిపాఠి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు ఈ జంటకు శు భాకాంక్షలు తెలుపుతున్నారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి కూడా 'మన శంకరవరప్రసాద్‌గారు' సెట్స్ నుంచి నేరుగా ఆసుపత్రికి వెళ్లి వరుణ్, లావణ్యలకు శుభాకాంక్షలు తెలిపారు. అయితే తన మనవడిని ఎత్తుకుని దిగిన ఫొటోని చిరు తాజాగా ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. చిరంజీవి తన మనవడి రాకపై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ.. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి దంపతులకు శుభాకాంక్షలు తెలిపాడు. కొణిదెల కుటుంబంలోకి మరో వ్యక్తి వచ్చాడు. ఈ చిన్నారికి నూతన ప్రపంచంలోకి స్వాగతం. తాతయ్య, నానమ్మలుగా ప్రమోషన్ అయిన నాగబాబు, పద్మజలకు చూస్తే చాలా సంతోషంగా ఉంది. ఈ బుజ్జి వాడికి సంతోషం, మంచి ఆరోగ్యం, పుష్కలమైన ఆశీస్సులు లభించాలని కోరుకుంటున్నాను. అంటూ తన మనవడిని ఎత్తుకున్న ఫొటోను చిరు షేర్ చేశాడు.

## 'మజాకా' సినిమాకు నష్టాలు.. బయ్యర్లకు డబ్బులు తిరిగిచ్చిన నిర్మాత

సందీప్ కిషన్, రీతూ వర్మ జంటగా నటించిన చిత్రం 'మజాకా'. ఈ సినిమాకు త్రినాథరావు నక్కిన దర్శకత్వం వహించగా.. రావు రమేష్ కీలక పాత్రలో నటించాడు. ఫిబ్రవరి 26న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచింది. అయితే ఈ సినిమా పరాజయం కావడంతో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు తీవ్రంగా నష్టపోయారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న నిర్మాత రాజేష్ దండా బయ్యర్లను ఆదుకోవడానికి ముందుకు వచ్చారు. సినిమా నష్టాలపై నిర్మాత రాజేష్ దండ ఇటీవల బయ్యర్లతో సమావేశం కాగా.. ఈ సమావేశంలో నష్టపోయిన బయ్యర్లకు డబ్బులను తిరిగి ఇచ్చేందుకు అంగీకరించినట్లు సమాచారం. అమ్మిన రేటును బట్టి బయ్యర్లకు వచ్చిన నష్టాలతో పాటు జీఎస్టీ కలిపి మొత్తం నాలుగు కోట్ల రూపాయలు వెనక్కి ఇచ్చారు. సినిమా నిర్మాణానికి భారీగా ఖర్చు చేసి, నష్టాలు వచ్చిన తర్వాత కూడా బయ్యర్లను ఆదుకున్న రాజేష్ దండా నిర్ణయం సినీ పరిశ్రమలో ప్రశంసలు అందుకుంటున్నాడు. ఈ సినిమాను ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్యమూవీస్, మరియు జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.



## అక్షయ్‌కుమార్ 'జాలీ ఎల్‌ఎల్‌బీ 3' ట్రైలర్ రిలీజ్

బాలీవుడ్ స్టార్ నటులు అక్షయ్‌కుమార్ అర్షద్ వార్సీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జాలీ ఎల్‌ఎల్‌బీ 3' కోర్టు రూమ్ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రం 'జాలీ ఎల్‌ఎల్‌బీ' సిరీస్‌లో రాబోతున్న మూడో చిత్రం. మొదటి చిత్రంలో జాలీగా అర్షద్ వార్సీ నటించి హిట్‌ని అందుకోగా.. రెండో పార్టులో అక్షయ్‌కుమార్ జాలీగా నటించి హిట్‌ని అందుకున్నాడు. ఇప్పుడు వీరిద్దరూ కలిసి జాలీ ఎల్‌ఎల్‌బీ 3లో రాబోతున్నారు. ఈ సినిమాకు సుభాష్ కపూర్ దర్శకత్వం వహిస్తుండగా.. అలోక్ జైన్, అజిత్ అంధారే నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రాబోతున్న ఈ ట్రైలర్‌ను ఫుల్ ఫన్నీగా సాగింది.






## మిరాయ్ ఆడితే.. ఆదర్శమే!

మిరాయ్.. ఇటు టాలీవుడ్ ఇండస్ట్రీ, అటు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా. ముందు ఇదేదో చిన్న సినిమా అనుకున్నారు కానీ.. రిలీజ్ టైంకి ఓ పెద్ద సినిమా రేంజిలో హైప్ తెచ్చుకుంది. 'హనుమాన్' తర్వాత మళ్లీ సూపర్ హీరో కథతోనే సినిమా చేసిన తేజ సజ్జ.. మరోసారి బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేస్తాడనే అంచనాలు ఏర్పడ్డాయి. ఈ నెల 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా కొన్ని విషయాల్లో పరిశ్రమకే ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సినిమా కథలో భారీతనం కనిపిస్తోందిజ విజువల్స్, ఎఫెక్ట్స్ అన్నీ కూడా వేరే లెవెల్లో ఉన్నాయి. అయినా సరే.. వీలైనంత తక్కువ బడ్జెట్లో సినిమాను పూర్తి చేశారు.అనవసర ఖర్చును తగ్గించుకుని మేకింగ్ మీదే ఎక్కువ డబ్బులు పెట్టారు. అందుకే వందల కోట్లు పెట్టి తీసే సినిమాల స్థాయిలో దీని ఔట్ పుట్ కనిపిస్తోంది. తీరా చూస్తే ఈ సినిమాకు పెట్టిన ఖర్చు దాదాపు రూ.60 కోట్లేనట. పక్కా ప్రణాళికతో, ఒక విజన్‌తో పని చేయడం వల్లే ఇది సాధ్యమైంది. మరోవైపు సినిమా మీద అంచనాలు బాగానే ఉన్నాయి. ప్రేక్షకుల్లో డిమాండ్ ఉంది. అలాంటపుడు టికెట్ల ధరలను ఓ మోస్తరుగా పెంచుకోవడానికి అవకాశముంది. తెలంగాణలో కష్టం కానీ.. ఏపీలో రేట్లు అడిగితే ఇచ్చేస్తారు. కానీ 'మిరాయ్' మేకర్స్ మాత్రం రేట్ల పెంపు వద్దని నిర్ణయించుకున్నారు. నార్మల్ రేట్లతోనే సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. సినిమా బాగుండి, టికెట్ల ధరలు అందుబాటులో ఉంటే జనం ఎంత బాగా థియేటర్లకు వస్తారో మహావతార నరసింహ సినిమా రుజువు చేసింది. 'లిటిల్ హార్ట్స్' సైతం ఇలాగే మ్యాజిక్ చేస్తోంది. ఈ ఎగ్జాంపుల్స్ చూసే 'మిరాయ్' టీం ఉన్న రేట్లతోనే వెళ్లాలని నిర్ణయించుకున్నట్లుంది.

## షాకింగ్ ఛాలెంజ్ చేసిన తెలుగు హీరో



ప్రస్తుతం సినిమా ఇండస్ట్రీ గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది. ఎందుకంటే టాలీవుడ్‌లో సినిమాలు వస్తున్నాయి గానీ బాక్సాఫీస్ దగ్గర నిలబడట్లేదు. అయితే హిట్ లేదంటే డిజాస్టర్ అవుతున్నాయి. మరోవైపు మూవీ టీమ్ నుంచి ఎవరో ఒకరు షాకింగ్ ఛాలెంజులు చేయడం కూడా అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. రీసెంట్‌గా నిర్మాత నాగవంశీ ఇలానే ఛాలెంజ్ చేసి ఎంత ట్రోలింగ్‌కి గురయ్యారో చెప్పాల్సిన పనిలేదు. ఇప్పుడు హీరో బెల్లంకొండ శ్రీనివాస్ కూడా అలాంటి ఓ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. కొన్ని నెలల క్రితం 'భైరవం'తో వచ్చిన బెల్లంకొండ.. ఫ్లాప్ చవిచూశాడు. ఇప్పుడు హారర్ థ్రిల్లర్ 'కిష్కింధపురి'తో ప్రేక్షకుల ముందుకొచ్చేందుకు సిద్ధమయ్యాడు. సెప్టెంబరు 12న థియేటర్లలోకి రానుంది. ప్రస్తుతం ప్రమోషన్స్ జరుగుతున్నాయి. టీమ్ అంతా ఇంటర్వ్యూలు ఇస్తూ బిజీగా ఉంది. అయితే హీరో చేసిన కామెంట్స్ మాత్రం కాస్త ఆసక్తికరంగా ఉన్నాయి. 'రెండున్నర గంటలపాటు ప్రేక్షకులు అన్నీ మరిచిపోయి సినిమాలో లీనమయ్యే సత్తా ఈ 'కిష్కింధపురి'కి ఉంది. మూవీ చూస్తున్నప్పుడు ప్రేక్షకులు తమ మొబైల్ పట్టుకోకపోతే చాలు మనం సక్సెస్ అయినట్లే. ఈ చిత్రం కూడా అలాంటిదే. సినిమా మొదలైన 10 నిమిషాల తర్వాత ఎవరైనా ప్రేక్షకులు తమ మొబైల్ బయటకు తీశారంటే నేను ఇండస్ట్రీ వదిలి వెళ్లిపోతా' అని బెల్లంకొండ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. దీనిపై సోషల్ మీడియాలో ఒక్కొక్కరు ఒక్కోలా కామెంట్ చేస్తున్నారు. మరి ఈ హీరో ఏం చేస్తాడో చూడాలి? బెల్లంకొండ శ్రీనివాస్, అనుపమ జంటగా నటించిన ఈ హారర్ సినిమాకు కౌశిక్ పెగళ్లపాటి దర్శకుడు. రీసెంట్‌గా ట్రైలర్ రిలీజ్ చేయగా మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ బట్టి చూస్తే.. ఓ పాడుబడిన రేడియో స్టేషన్, అక్కడికి వెళ్లిన కొందరు ఔత్సాహికులు, కాసేపటికి దెయ్యం ఎంటర్, తర్వాత ఏమైంది? అనే కాన్సెప్ట్‌తో తీసిన మూవీలానే అనిపిస్తుంది.



## యానిమేషన్ మూవీ తీస్తున్న టాలీవుడ్ స్టార్ డైరెక్టర్

కొన్నాళ్ల క్రితం థియేటర్లలో రిలీజైన 'మహావతార్ నరసింహా' అనే యానిమేషన్ సినిమా సంచలనం సృష్టించింది. కేవలం రూ.40 కోట్ల బడ్జెట్ పెడితే ఇప్పటికీ థియేటర్లలో రన్ అవుతోంది. రూ.300 కోట్లకు పైగా కలెక్షన్స్ సొంతం చేసుకుంది. ఎలాంటి అంచనాల్లేకుండా వచ్చి రికార్డ్స్ కొల్లగొడుతోంది. ఇప్పుడు దీన్ని స్ఫూర్తిగా తీసుకున్నారో ఏమో గానీ తెలుగులోనూ ఓ మూవీ తీసేందుకు సిద్ధమైపోయారు. తాజాగా ఆ వివరాల్ని అధికారికంగా ప్రకటించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తన కొత్త మూవీని ప్రకటించింది. హనుమంతుడి జీవితం ఆధారంగా 'వాయుపుత్ర' పేరుతో ఈ త్రీడీ యానిమేషన్ సినిమాని తీస్తున్నారు. 'కార్తికేయ', 'కార్తికేయ 2', 'తండేల్' లాంటి హిట్ చిత్రాలు తీసిన చందు మొండేటి.. ఈ యానిమేషన్ మూవీకి దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది దసరాకు థియేటర్లలోకి తీసుకురానున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేయనున్నట్లు చెప్పుకొచ్చారు. నరసింహా అవతారం ఆధారంగా 'మహావతార్' మూవీ తీశారు. జనాల్ని భక్తి పారవశ్యం చెందేలా చేశారు. ఇప్పుడు 'వాయుపుత్ర' పోస్టర్ చూస్తుంటే హనుమంతుడి జీవితంలోని ముఖ్య ఘట్టాల్ని యానిమేషన్ రూపంలో చూపించబోతున్నారని అనిపిస్తుంది. ఈ ట్రెండ్ చూస్తుంటే రాబోయే రోజుల్లో నటీనటుల్ని పక్కనబెట్టి ఇలా పురాణాల్లోని క్యారెక్టర్స్ ఆధారంగా యానిమేషన్ మూవీస్ మరిన్ని వస్తాయేమో అనే సందేహం కలుగుతోంది. మన చరిత్ర, ఇతిహాసాలలో వాయుపుత్రుడు హనుమంతుడిది ప్రత్యేక స్థానం. సప్త చిరంజీవులలో ఒకరైన హనుమంతుడు.. తన బలం, భక్తితో కాలాన్ని అధిగమించిన శాశ్వత యోధుడు. అలాంటి గొప్ప యోధుడి కథతో 'వాయుపుత్ర' చిత్రం రూపొందుతోంది. ఇది పర్వతాలను కదిలించిన భక్తి కథ కూడా. ఇది తరాలను తీర్చిదిద్దిన, ప్రేరేపించిన హనుమంతుడి అచంచల విశ్వాసాన్ని సంగ్రహిస్తుంది. చందూ మొండేటి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్న ఈ చిత్రం.. భారీస్థాయిలో త్రీడీ యానిమేషన్ మూవీగా తెరకెక్కిస్తున్నారు. 2026 దసరాకు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది. ఈ చిత్ర ప్రకటన సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ ఆకట్టుకుంటోంది. హనుమంతుడు కొండపై నిలబడి, దహనమవుతున్న లంకను చూస్తున్న శక్తివంతమైన పోస్టర్ ఆకట్టుకుంటోంది.